PRGI Reg No -“APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....



ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 31, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, ఆదివారం - 22 - మార్చి - 2026 , వెల రూ.5/-



## కేరళ కాంగ్రెస్‌లో ‘కుంపటి’?

### కేరళలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయం రసవత్తరంగా మారింది

తిరువనంతపురం: కేరళలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయం రసవత్తరంగా మారింది. ప్రధాన పార్టీలో అభ్యర్థులను ప్రకటిస్తున్నాయి. తాజాగా కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. కాంగ్రెస్ పార్టీ నాలుగు రోజుల అంతర్గత చర్చల తర్వాత మొత్తం 92 అభ్యర్థుల జాబితా విడుదల చేసింది. చివరగా 37 మంది పేర్లను గురువారం రాత్రి ప్రకటించింది. దీంతో, సీటు దక్కని నేతలు అసంతృప్తి వ్యక్తమవుతున్నట్టు సమాచారం. నేమోం, కన్నూర్, పెరుంబవూర్ వంటి కీలక నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఎంపికపై కార్యకర్తల్లో అసంతృప్తి ఉన్నట్టు తెలుస్తోంది.

## భట్టి బడ్జెట్.. అంతా బోగస్: హరీష్‌రావు



ఈ బడ్జెట్‌లో సకల జనులకు దక్కింది గుండు సున్నా

“మీ ప్రభుత్వంలో స్వాములు తప్ప.. స్కీములు ఉన్నాయా?.

“బెండర్ల మీద ఉన్న ప్రేమ పేదల మీద లేదు.

ముచ్చటంతా మూడు ముక్కలాట కోసమే ఆరు గ్యారెంటీలపై లేదు” అని హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం

# తెలంగాణకు ప్రధాని మోదీ!

### రానున్న పది, పదిహేను రోజుల్లో మోదీ పర్యటన ఉండే అవకాశం

- ★తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాని మోదీ..
- ★గ్రేటర్ మున్సిపల్ ఎన్నికల కోసం పరేడ్ గ్రౌండ్లో ప్రధాని మోదీ బహిరంగ సభకు బీజేపీ ప్లాన్
- ★జీహెచ్‌ఎంసీ ఎన్నికలు, మోదీ టూర్ ప్రధాన అజెండాగా ఈ సమావేశం




హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోదీ త్వరలోనే తెలంగాణలో పర్యటించనున్నట్టు సమాచారం. రానున్న పది, పదిహేను రోజుల్లో మోదీ పర్యటన ఉండే అవకాశం ఉంది. మోదీ పర్యటన, జీహెచ్ఎంసీ ఎన్నికలే ప్రధాన ఎజెండాగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నేడు పార్టీ నేతలతో సమావేశం కానున్నారు. వివరాల మేరకు.. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాని మోదీ.. తమిళనాడులో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఈ క్రమంలో మోదీ తెలంగాణలో కూడా పర్యటించేలా స్థానిక నేతలు ప్లాన్ చేస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా బీబీనగర్ ఎయిమ్స్ ప్రారంభోత్సవం సహా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టే అవకాశం ఉంది. అలాగే, గ్రేటర్ మున్సిపల్ ఎన్నికల కోసం పరేడ్ గ్రౌండ్లో ప్రధాని మోదీ బహిరంగ సభకు బీజేపీ ప్లాన్ చేస్తోంది. ఇక, ఇప్పటికే స్థానిక నేతలకు మోదీ టూర్‌పై రాష్ట్ర నాయకత్వం సంకేతాలు ఇచ్చినట్టు సమాచారం. ఇందులో భాగంగానే సికింద్రాబాద్ నేతలతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఇంటర్నల్ సమావేశం ఏర్పాటుచేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికలు, మోదీ టూర్ ప్రధాన అజెండాగా ఈ సమావేశం జరగనున్నట్టు సమాచారం. కాగా, మోదీ పర్యటనతో రాష్ట్ర బీజేపీ శ్రేణుల్లో జోష్ పెరిగే అవకాశం ఉంది.

# లక్ష ఉద్యోగాలతో ఏపీలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్...

### శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు

- ➤సుమారు రూ.1,35,964 కోట్ల భారీ పెట్టుబడితో 5,465 ఎకరాల విస్తీర్ణంలో ఈ స్టీల్ ప్లాంట్ నిర్మాణం
- ➤ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో మరో భారీ ముందడుగు
- ➤రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు గత 21 నెలలుగా కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు
- ➤తొలిదశలో 7.3 మిలియన్ మెట్రిక్ టన్నులు, రెండో దశలో 10.5 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలని లక్ష్యం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో మరో భారీ ముందడుగు పడుతోంది. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు గత 21 నెలలుగా కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలనిస్తున్నాయి. ప్రపంచ ప్రఖ్యాత ఉక్కు ఉత్పాదక సంస్థ ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా (ఏఎంఎన్ఎస్ ఇండియా), రాష్ట్రంలో అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ మిగతా.. 2లో

## తిరుమలలో అత్యాధునిక ఫుడ్ ల్యాబ్ ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



- ●తిరుమల శ్రీవారి భక్తులకు అందించే ప్రసాదాలు, అన్నప్రసాదాల నాణ్యతను మరింత పెంచే దిశగా కీలక అడుగు
- ●సుమారు రూ.25 కోట్ల వ్యయంతో ఈ ల్యాబ్‌ను ఏర్పాటు
- ● ప్రతి ఏటా మనవడు దేవాన్ష్ పుట్టినరోజున అన్నదాన ట్రస్టుకు విరాళం ఇచ్చే సంప్రదాయాన్ని చంద్రబాబు కుటుంబం కొనసాగిస్తోంది మిగతా.. 2లో

## తితిదే ఆలయాలను అధునాతన ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలి: చంద్రబాబు


వివరాలు 2లో..

- ●తిరుమలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు
- ●ముందస్తుగానే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి

# పది పరీక్షలపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం

- ★పదోతరగతి పరీక్షలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం
- ★ఇకపై పదోతరగతి పరీక్షలు లేనట్లేనని స్పష్టం
- ★బీఆర్ఎస్ నేతల చెవిలో పూవులు కాదు వంగపెట్టి వీపుపై బండలు కట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఎద్దేవా
- ★ఏ గ్యారెంటీ ఎప్పుడు అమలు చేయాలో తమ దగ్గర ప్రణాళిక ఉందని క్లారిటీ
- ★ఫార్ములా ఈ - కార్ రేస్, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో చట్టప్రకారమే ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం


వివరాలు 2లో..

హైదరాబాద్, : పదోతరగతి పరీక్షలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై పదోతరగతి పరీక్షలు లేనట్లేనని స్పష్టం చేశారు. దేశమంతా +2 విధానం అమల్లో ఉందని ప్రస్తావించారు. తమది వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ బడ్జెట్ అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం చిట్‌చాట్ చేశారు.

ఆ కేసుల్లో చట్టప్రకారమే ముందుకెళ్తాం..

ఫార్ములా ఈ - కార్ రేస్, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో చట్టప్రకారమే ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తాము తొందరపడితే టెక్నికల్ రీజన్స్‌తో కోర్టు కొట్టేసే ప్రమాదం ఉందని చెప్పుకొచ్చారు. మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో కోర్టులో ఊరట లభించిందలేదని అన్నారు.

## ఇండస్ట్రియల్ డీజిల్ ధరల మోత... లీటర్ పై ఏకంగా రూ.22 పెంపు

శుక్రవారం నుంచి ఈ కొత్త ధరలు అమలులోకి వచ్చాయి

ఇది దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని అంచనా



## కొత్తగా 2 లక్షల చేయూత పింఛన్లు.. బడ్జెట్‌లో తెలంగాణ సర్కార్ కీలక ప్రకటన


వివరాలు 2లో..

## 6 గ్యారెంటీలకు చట్టబద్ధత కోరుతూ అసెంబ్లీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు: కేటీఆర్

వచ్చే శుక్రవారం అసెంబ్లీలో తాము ‘ప్రైవేట్ మెంబర్ బిల్లు’ ప్రవేశపెట్టబోతున్నాం



ఈ బిల్లు చట్టంగా మారితే... మహిళలకు రావాల్సిన రూ.2,500, రైతులకు రూ.15,000 రైతు భరోసా, విద్యార్థులకు విద్యా భరోసా వంటివి ప్రజల హక్కుగా మారుతాయి

## రూ.44 లక్షల భారీ విరాళాన్ని నారా కుటుంబం అందజేత

●తిరుమల వీధుల్లో నడుస్తూ.. భక్తుల సమస్యలు అడిగి తెలుసుకున్న సీఎం చంద్రబాబు..



- ●లడ్డూ ప్రసాదం నాణ్యత ఎలా ఉందని ప్రశ్నించగా, చాలా బాగుందని భక్తులు బదులిచ్చారు
- ●దర్శనం మరింత వేగంగా జరిగేలా చూడాలని పలువురు భక్తులు కోరగా, సీఎం సానుకూలంగా స్పందించారు

## తెలుగు రాష్ట్రాల్లో కొండెక్కిన కోడి ధర.. మధ్య తరగతి గుండెల్లో రైళ్లు!

కేవలం ఒక్క రోజులోనే భారీగా ధరలు పెరగడంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు


వివరాలు 2లో..

విజయవాడలో స్కిన్ లెస్ చికెన్ కిలో ధర రూ. 380 నుండి రూ. 400 వరకు పలుకుతోంది

హైదరాబాద్/అమరావతి: తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ప్రియులకు ఆదివారం భోజనం భారంగా మారబోతోంది. నిన్నటి వరకు సాదాసీదాగా ఉన్న కోడి మాంసం ధరలు ఒక్కసారిగా ఆకాశాన్ని తాకాయి.

## గౌరంపాలెం జామియా మస్జీద్ నందు రంజాన్ పర్వదిన వేడుకలు






విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్)విస్సన్నపేట మండలం తాతకుంట్ల గ్రామ పంచాయితీ గౌరంపాలెం జామియా మస్జీద్ నందు రంజాన్ పర్వదిన వేడుకలను ఈద్గా లో సాంప్రదాయ సామూహిక ప్రార్థనలు జరిగాయి ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున ముస్లిం సోదరులు సుదూర ప్రాంతాల నుంచి తరలి వచ్చి సామూహిక ప్రార్థనలలో పాల్గొని ఒకరిని ఒకరు ఈద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో మస్జీద్ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది మస్జీద్ ప్రెసిడెంటుగా షేక్.హుస్సేన్ సెక్రటరీగా షేక్ సుల్తాన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకొని పదవి కాలాన్ని 2 సంవత్సరాలుగా మస్జీద్ కమిటీ పెద్దలు తీర్మానించటం జరిగింది అనంతరం ఈ జామియా మస్జీద్ కి అధ్యక్షులుగా గత 17 సంవత్సరాల నుంచి కొనసాగుతున్న షేక్ మహబూబ్ ని నూతన అధ్యక్షులు కార్యవర్గ సభ్యులైన ప్రెసిడెంట్,సెక్రటరి లను గ్రామ ప్రజల సమక్షంలో గ్రేస్ టెక్నో పాఠశాల ప్రిన్సిపల్ కమల్ అభినంధించి సన్మానించడం జరిగింది.

## కరియామాణిక్యస్వామి దేవాలయం అన్నదాన కార్యక్రమం



నేటి శుభోదయ, చిత్తూరు జిల్లా నగిరి. :ఈరోజు అన్నదాన కార్యక్రమంలో శాంతి నటరాజన్ ఆలయాధికారి రమణ అర్చకులు కేశవాచారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## - ఆంధ్రప్రదేశ్ లో రేషన్ షాపుల్లో మళ్ళీ కిరోసిన్ పంపిణీ

**- ఏపీలో వచ్చే సోమవారం నుంచి లీటరు చొప్పున కిరోసిన్ పంపిణ**



అమరావతి, నేటి శుభోదయ ::: హార్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతల ప్రభావంతో విశాఖపట్నానికి ఈ నెల 21వ తేదిన రావాల్సిన గ్యాస్ నౌక 26వ తేదిన చేరనున్నట్టు కేంద్రం సమాచారం ఇచ్చిందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. అప్పటి వరకు సరఫరాలో అంతరాయం లేకుండా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు చర్యలు తీసుకుంటున్నాయని చెప్పారు. ప్రస్తుతం గ్యాస్ కొరత నేపథ్యంలో కేంద్రం కేటాయించిన 2800 కిలో లీటర్ల కిరోసిన్ ను వచ్చే సోమవారం నుంచి రేషన్ ద్వారా గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో లీటరు చొప్పున పంపిణీ చేయనున్నట్టు తెలిపారు.

## దొంగతనాల కేసులో ముద్దాయిలకు రిమాండ్

**జంగారెడ్డిగూడెం ఎ ఎస్ పి ఆర్ సుస్మిత ఐపిఎస్**



జంగారెడ్డిగూడెం మార్చి 21 (నేటి శుభోదయ ప్రతినిధి కోసనం ప్రేమ్ కిరణ్):చింతలపూడి మండలం చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం లో ఎ ఎస్ పి ఆర్ సుస్మిత ఐపిఎస్ విలేకరుల సమావేశంలో పాల్గొన్న సీ ఐ క్రాంతికుమార్ చింతలపూడి ఎస్ ఐ సతీష్ కుమార్ ధర్మాజీగూడెం ఎస్ ఐ వెంకన్న చింతలపూడి సర్కిల్ పరిధిలో ఫిబ్రవరి 27 మరియు మార్చ్ 3 వ తారీకు రెండు దొంగతనాలు జరిగాయి గణిజర్ల విలేజ్ లో బుల్లా భూలక్ష్మి ఇంట్లో మధ్యాహ్నశీ ఎవరు లేని సమయం లో దొంగతనం జరిగింది మెయిన్ డోర్ లాక్ మరియు బీరువా తాళాలు పగలు కొట్టి గోల్డ్ దొంగతనం చేశారు ఎస్ పి ప్రతాప్ శివ కిషోర్ ఐపిఎస్ ఆదేశాలతో ఒక ప్రత్యేక టీం ఏర్పాటు చేశాము ఈ టీం ఒక అనుమానస్పద వ్యక్తిని పట్టుకోవడం జరిగింది అతని ఫింగర్ ప్రింట్స్ కొన్ని నేరాలు జరిగిన ప్లేస్ లో తీసుకున్న ఫింగర్ ప్రింట్స్ కి మ్యాచ్ అవ్వడం జరిగింది 2024 లో పాతిమపురం లో జరిగిన గోల్డ్ దొంగతనం కేసులో ఫింగర్ ప్రింట్స్ కూడా మ్యాచ్ అవ్వడం తో ఈ వ్యక్తితో పాటు ముగ్గిరిని అరెస్ట్ చేశారు గణిజర్ల పాతిమపురం లో దొంగతనం జరిగిన గోల్డ్ రికవరీ చేసి ముగ్గురు ముద్దాయిలు దుక్కిపాటి కిషోర్ కొట్టే రమేష్ మూర్ల చార్లెస్ ను రిమాండ్ చేసి కోర్ట్ కి తరలించారు ఈ ముగ్గురు ముద్దాయిలు చింతలపూడి



పరిసర ప్రాంత వాసులు ధర్మాజీగూడెం స్టేషన్ పరిధిలో జరిగిన గోల్డ్ దొంగతనం కేసులో క్లూస్ టీం ఆధారంగా బోడ ప్రతీప్ అనే ముద్దాయిని అరెస్ట్ చేసి ముప్పై ఎనిమిది గ్రాములు గోల్డ్ ఒక డ్యూక్ బైక్ రికవరీ చేశారు ధర్మంజీగూడెం పోలీసులు ముద్దాయిని రిమాండ్ చేసి కోర్ట్ కి తరలించారు ఇంటికి తాళం వేసి పనులకు వెళ్లే వారి ఇళ్ళు టార్గెట్ చేసి దొంగతనాలు చేస్తున్నారు చింతలపూడి సర్కిల్ పరిధిలో గోల్డ్ దొంగతనాలు కేసులో ముద్దాయిలను పట్టుకున్న సీఐ క్రాంతికుమార్ ఎస్ ఐ లుసతీష్ కుమార్ వెంకన్న పి సి లు సీతా దేవయ్య వెంకటేశ్వరావు సత్యనారాయణలకు జిల్లా పోలీస్ కేంద్రం నుండి ప్రశంస పత్రాలు ఇవ్వడం జరుగుతుంది

## అకాల వర్షాలతో నష్టపోయిన పొగాకు, మిర్చి రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి సిపిఎం డిమాండ్



కూనవరం, మార్చ్, 21: (నేటి శుభోదయం )కూనవరం, వి.ఆర్.పురం, ఎటపాక మండలాల్లో గత రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు పొగాకు, మిర్చి పంటలు, పండించి ఆరబెట్టిన పొగాకు మిర్చి తీవ్రంగా దెబ్బతిని రైతాంగం కోలుకోలేని విధంగా నష్టపోయిందని, ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన స్పందించి రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ పోలవరం జిల్లా కార్యదర్శి బొప్పెన.కిరణ్ డిమాండ్ చేశారు.పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ముప్పు పొంచి ఉండటంతో, భయం మధ్య రైతులు ఈ ఏడాది పంటలను ఆలస్యంగా సాగు చేయాల్సి వచ్చింది. దీనివల్ల దిగుబడి ఇప్పటికే గణనీయంగా తగ్గింది. అడుగడుగునా కష్టాలే ఎదురవుతున్న తరుణంలో, ఇప్పుడు కురిసిన అకాల వర్షాలు పండించి చేతికి అందిన పంటను రైతుల ఆశలను పూర్తిగా అడియాశలు చేశాయి.అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పొగాకు, మిర్చి పంటలకు ఎకరాకు లక్ష రూపాయల చొప్పున పరిహారం చెల్లించాలి. రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి, నష్టపోయిన ప్రతి రైతు వివరాలను నమోదు చేయాలి. నష్టపోయిన రైతులందరికీ పాత సాగు రుణాలను మాఫీ చేసి, కొత్త రుణాలను మంజూరు చేయాలి. ఇప్పటికే పోలవరం ప్రాజెక్టు వల్ల సర్వస్వం కోల్పోయి నిర్వాసితులుగా మారిన ఈ ప్రాంత రైతులను, ప్రకృతి వైపరీత్యాల నుండి కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ఒకవైపు, అకాల వర్షాల వల్ల మరోవైపు రైతులు నలిగిపోతున్నారనీ, ఆయన అన్నారు....ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తెలగాని నాగరాజు. గడ్డిపాటి షణ్ముఖరావు. నోముల సత్యనారాయణ. తాళ్లూరి శ్రీనివాసరావు. సిపిఎం పట్టణ కార్యదర్శి కొండ ఈశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## తిరుమలలో ఘనంగా నారా దేవాన్ష్ జన్మదిన వేడుక

**- శ్రీవారిని దర్శించుకున్న నారా కుటుంబం**

**- అన్నప్రసాద వితరణకు రూ.44 లక్షల విరాళం**



తిరుమల, నేటి శుభోదయ :::( మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మనవడు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కుమారుడు నారా దేవాన్ష్ జన్మదిన వేడుక తిరుమలలో ఘనంగా జరిగింది. నారా దేవాన్ష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుటుంబం శనివారం ఉదయం కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవారిని దర్శించుకుంది. సీఎం చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి దంపతులు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, కుమారుడు నారా దేవాన్ష్ తిరుమల శ్రీవారిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు. శ్రీవారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వైకుంఠం క్యూకాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి ప్రవేశించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్, కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు, టీటీడీ అధికారులు ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద క్యూ కాంప్లెక్స్ లో భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు. అన్నప్రసాద వితరణ కోసం ఒక్కరోజు వ్యయం అయ్యే మొత్తం రూ.44 లక్షలను శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్ కు నారా కుటుంబం విరాళంగా అందజేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, భువనేశ్వరి, మంత్రి నారా లోకేష్, నారా దేవాన్ష్ భక్తులకు స్వయంగా అల్పాహారం వడ్డించారు. అనంతరం అందరూ కలిసి స్వామివారి అన్నప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మంత్రి అనగాని సత్యప్రసాద్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ఎం.రవిచంద్రతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, టీటీడీ బోర్డు సభ్యులు, టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## శ్రీ సీతారామ కళ్యాణ పోస్టర్లను విడుదల చేసిన గృహశాఖ మంత్రి కొలుసుపార్థసారథి



విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్)ఆంధ్ర భద్రాద్రిగా పిలవబడే చనుబండ శ్రీ శ్రీ శ్రీ కోదండరామ స్వామి వారి శ్రీరామనవమి కళ్యాణ ఉత్సవ పోస్టరును గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి విడుదల చేశారు ఈ సందర్భంగా విస్సన్నపేట మండలంలోని నరసాపురం గ్రామంలో గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథికి టిడిపి సీనియర్ నాయకులు ఆర్.బి.ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు పట్టు వస్త్రాలతో గౌరవ సన్మానం ఘనంగా నిర్వహించారు,17వ శతాబ్దం నాటి శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ శ్రీ శ్రీ కోదండరామ స్వామి వారి దేవాలయం చనుబండ గ్రామంలో ఆంధ్ర భద్రాచలంగా ప్రాచుర్యం పొందటం నూజివీడు నియోజకవర్గంలో ఈ దేవాలయం ఉండటం శాసన సభ్యునిగా నాకు సంతోషంగా ఉన్నది అన్నారు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలకు రావలసిందిగా ఆలయ వంశపారంపర్య ధర్మకర్త పుచ్చకాయల చెన్నకేశవరెడ్డి మంత్రి పార్థసారధిని ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో నరసాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు నాగరాజు,చెన్నారావు,నారాయణ నరసింహారావు,చాట్రాయి మండలం మాజీ



ఎంపీపీ కందుల కృష్ణ, మోరంపూడి రమేష్,దుర్గారావు మారేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు 27వ తేదీ బుధవారం నుండి 30వ తేదీ సోమవారం వరకు అయోధ్య నగరాధీశులు శ్రీ దశరథ మహారాజు తనయులు శ్రీ శ్రీ శ్రీ కోదండరామ స్వామి వారికి మిథిలా నగర నగరాధిసులు శ్రీ జనక మహారాజు పుత్రిక సీతాదేవి అమ్మవారికినీ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు చైర్మన్ చెన్నారెడ్డి తెలియజేశారు శ్రీ స్వామివారి తిరు కళ్యాణం 27వ తేదీ శుక్రవారం ఉదయం 12:35 నిమిషాలకు జరగనున్నట్లు తెలియచేశారు స్వస్తి శ్రీ చంద్రమనేనా శ్రీ పరాభవనామ సంవత్సర చైత్ర శుద్ధ సప్తమి నుండి క్షేత్ర శుద్ధ ద్వాదశి వరకు అనగా ది 25 నుండి 30 వ తేదీ వరకు శ్రీ పంచరాత్ర ఆగమ శాస్త్రానుసారంగా ఖమ్మం వాస్తవ్యులు శ్రీమాన్ యతిరాజా నచ్చి కేతనాచార్యులు ఆధ్వర్యంలో దీక్షతో కళ్యాణ మండపము నందు శ్రీ సీతారామ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించనున్నట్లు ఈ దైవ కార్యక్రమానికి భక్తులు పాల్గొని కళ్యాణాన్ని వీక్షించి తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసిందిగా కోరారు.

## రెండోరోజు విజయవంతంగా ముగిసిన వెనిగండ్ల ప్రీమియర్ లీగ్

**-పోటా పోటీగా తలపడిన టీమ్స్...**

**బెస్ట్ ప్లేయర్స్ కు అవార్డులు అందించిన కూటమి నాయకులు**

**-పోటీలు విజయవంతానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు**


**తెలిపిన:నిర్వాహకులు**




గుడివాడ,మార్చి 21 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో జరుగుతున్న వెనిగండ్ల ప్రీమియర్ క్రికెట్ లీగ్ పోటీలు విజయవంతంగా జరుగుతున్నాయి. రెండోరోజు పోటీల్లో హోరాహోరీగా వివిధ చెట్లు తమ ప్రదర్శనలు కనబరిచాయి. సందడి వాతావరణం లో జరుగుతున్న పోటీలను తిలకించేందుకు క్రికెట్ అభిమానులు ఆసక్తి చూపుతున్నారు. రెండో రోజు జరిగిన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు కూటమి నాయకులు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు అందించారు. గుడివాడ క్రీడ వైభవాన్ని మరింత పెంపొందించేలా పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వెనిగండ్ల ప్రీమియర్ లీగ్ రెండో రోజు పోటీల విజేతలు వివరాలణు తెలిపారు.మొదటి మ్యాచ్ లో చిన్న రైడర్స్ పై...జొన్నపాడు సిసి విజయం సాధించింది. రెండో మ్యాచ్లో శంకరంపాడు జట్టుపై రాయల్ రెబల్స్ విజయం సాధించగా మూడో మ్యాచ్ లో వంశి జట్టుపై...ఫొనెక్స్ జట్టు విజయం సాధించింది.నాలుగో మ్యాచ్ లో కింగ్ లెన్స్ పుట్టగుంట జట్టుపై స్ట్రీట్ హండ్రెడ్ గెలుపొందగా ఐదో మ్యాచ్ లో గున్నపూడి జట్టుపై..థండర్స్ ట్రైకర్స్ విజయం సాధించింది.



## శ్రీ కనక దుర్గమ్మ వారి సన్నిధిలో పుష్పాలంకరణ వేడుకలు



విజయవాడ, మార్చి 21 (నేటి శు భోదయ):- శ్రీ పరాభవ నామ సంవత్సర వసంత నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మూడవ రోజున అయిన శనివారం శ్రీ కనక దుర్గమ్మ వారిని చామంతి, గులాబీ, గన్నేరు పూలతో అత్యంత శోభాయమానంగా అలంకరించారు. వివిధ రకాల వర్ణరంజితమైన పుష్పాలు అమ్మవారి దివ్య మంగళ స్వరూపానికి మరింత కాంతిని చేకూర్చాయి. ఆలయ ఈ.ఓ. శీనానాయక్ ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని, భక్తిశ్రద్ధలతో శ్రీ అమ్మవారికి పూలు సమర్పించారు. ఇంద్రకీలాద్రి మొత్తం ఆధ్యాత్మిక శోభతో నిండిపోయింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, పుష్పాలతో అలరారుతున్న దుర్గమ్మను దర్శించుకుని పునీతులవుతున్నారు. పుష్పాలంకరణ సేవలో పాల్గొనడం వల్ల మనశ్శాంతి, ఐశ్వర్యం, అమ్మవారి పరిపూర్ణ అనుగ్రహం లభిస్తుందని భక్తుల నమ్మకం. ముఖ్యంగా చామంతి, గులాబీ వంటి పవిత్ర పుష్పాలతో చేసే అలంకరణ అమ్మవారికి ఎంతో ప్రీతిపాత్రమైనది. ఈ దివ్యమైన వేడుకలు ఇంద్రకీలాద్రి పై భక్తి భావాన్ని వెల్లివిరియజేస్తున్నాయి.

## వీధి కుక్కల సమస్యల నియంత్రణకు ప్రత్యేక కమిటీల ఏర్పాటు

**: విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర**



విజయవాడ, మార్చి 21 (నేటి శు భోదయ):- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 64 వార్డులలో వీధి కుక్కల సమస్యల నియంత్రణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేశామని కమిషనర్ ధ్యానచంద్ర శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వీధి కుక్కల సమస్యల నియంత్రణ చర్యల్లో భాగంగా ప్రతి వార్డుకు ఒక కమిటీని ఏర్పాటు చేశామని, ఒక కమిటీలో నలుగురు సభ్యులు ఉంటారని, శానిటరీ ఇన్స్పెక్టర్ అధ్యక్షతన జంతు ప్రేమికులు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, నగర పౌరులు, అలా ఈ నలుగురితో ఒక కమిటీని ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి వార్డులో నలుగురితో కూడిన ఈ కమిటీ వీధి కుక్కల సమస్యల నియంత్రణ కు పని చేస్తుందని అన్నారు. ఆ వార్డులో వీధి కుక్కలకు సంబంధించిన సమస్యలను ఈ కమిటీలు పరిష్కరించేటట్టు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.నగర ప్రజలు వీధి కుక్కల సంబంధిత ఎటువంటి సమస్యలైనా ఈ కమిటీ సభ్యుల దృష్టికి తీసుకురావాలని , ఈ కమిటీ సభ్యులు ఆ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటారని కమిషనర్ అన్నారు.

## శ్రీ కనక దుర్గమ్మ వారికి బంగారు లక్ష్మీ హారం అందజేత



విజయవాడ, మార్చి 21 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనక దుర్గమ్మ వారికి విజయవాడ రామచంద్ర నగర్కు చెందిన శ్రీ దేవి శ్రీ రమ్య సుమారు రూ.6,35,000 విలువ కలిగిన 42 గ్రాముల బరువు కలిగిన, రాళ్లు పొదిగిన బంగారు లక్ష్మీ హారాన్ని కానుకగా సమర్పించారు. ఈ సందర్భంగా దాతకు అమ్మవారి దర్శనం చేయించి వేద పండితుల ఆశీర్వచనంతో పాటు అమ్మవారి చిత్రపటాన్ని, శేషవస్త్రాని, లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

## రొయ్య రైతుల సమస్యలు పరిష్కరించాలి

**- ఆక్వా రైతులకు నాణ్యమైన సీడ్,ఫీడ్ అందించాలి**

**- ఆక్వా రైతులందరికీ విద్యుత్ యూనిట్ రూ.1.50 పైసలకు ఇవ్వాలి**


**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్**



నిడమర్రు, ఏలూరు, నేటి శుభోదయ ::: రొయ్య రైతుల సమస్యలు పరిష్కరించాలని, ఆక్వా రైతులకు నాణ్యమైన సీడ్,సీడ్ అందించాలని, రొయ్యలు చేపలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం నిడమర్రు లోని ప్రజా సంఘాల కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆక్వా రైతుల సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షత వహించారు. ఆక్వా రైతుల సమస్యలపై తీర్మానం ఆమోదించారు. ఈ సందర్భంగా కె. శ్రీనివాస్ మాట్లాడుతూ యుద్ధం సాకుగా చూపి రొయ్యల ధరలు తగ్గించి వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంకాలతో రొయ్యల రైతులు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. ఆక్వా రంగం తీవ్ర సంక్షోభంలో ఉందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రొయ్యల రైతులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఎగుమతి దారులు,వ్యాపారులు సిండికేట్ గా మారి ఆక్వా రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. కౌంట్ల వారీగా రొయ్యలకు కనీస మద్దతు ధరలు ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫీడ్ ధరలు విపరీతంగా పెంచి వేయడం, నాణ్యమైన ఫీడ్ అందించకపోవడం వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఫీడ్ తయారీకి అవసరమైన ముడి సరుకు సోయాబీన్ వంటి ధరలు తగ్గినా ఫీడ్ ధరలు తగ్గించడం లేదన్నారు. ఫీడ్ ధరలు తగ్గించి నాణ్యమైన ఫీడ్ అందించాలని కోరారు. నాణ్యమైన సీడ్ అందించని హ్యాచరీస్ పై చర్యలు తీసుకోవాలన్నారు. నాణ్యమైన సీడ్ అందించేలా ప్రభుత్వాలు చూడాలన్నారు. కేంద్ర బడ్జెట్లో ఆక్వా రైతులకు సబ్సిడీల కోసం కేటాయించిన రూ.2500 కోట్లు రైతులు ఆక్వా పరికరాలు కొనుగోలు చేసిన సందర్భంలో అమలు చేయాలన్నారు. ఆక్వా రైతులందరికీ విద్యుత్ యూనిట్ రూ.1.50 పైసలకే ఇవ్వాలన్నారు. ఆక్వా రైతులు చేస్తున్న ఆందోళనకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకటకృష్ణారావు,నారపల్లి రమణారావు, గవర సత్యనారాయణ, వెలగలేటి మోహన్, కంచం వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాదారుల్ని తరిమేస్తాం అంటే కుదరదు వారికి ఇల్లులు నిర్మించాల్సిందే

**పాటంశెట్టి సూర్యచంద్రఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి**



కాకినాడ జిల్లా, జగ్గంపేట మర్చి 21 నేటి శుభోదయ :పేదలందరికీ ఉచితంగా ఇళ్ళులు నిర్మిస్తామని ఎన్నికల ముందు వాగ్దానాలతో ఉదరగొట్టి గెలిచి గద్దినెక్కాక 16 సంవత్సరాల క్రితం పట్టాలు పొందిన వారిని తరిమేస్తామంటే చూస్తూ ఊరుకోమని పేదల పక్షాన బాధితులకు అండగా ఉంటామని పాటంశెట్టి సూర్యచంద్ర స్పష్టం చేశారు. జగ్గంపేటలో 2010 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో శ్రీ తోట నరసింహం గారి ఆధ్వర్యంలో 196/2 సర్వే నెంబర్లో 170 మంది నిరుపేదలకు 4 ఎకరాల 73 సెంట్లు భూమి ప్రభుత్వం కేటాయించిందని నాటి నుండి నేటి వరకు హౌసింగ్ కాలనీ నిబంధనల ప్రకారం త్రాగునీరు రోడ్లు డ్రైనేజ్ విద్యుత్ మొదలగు కనీస వసతులు ఏర్పాటు చేయకపోవడం వల్ల గృహాలు నిర్మించుకోలేకపోయామని గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో కూడా ఎంతో ప్రయత్నం చేశామని నాడు కూడా మా సమస్యలు పరిష్కరించలేదని గత ఎన్నికల్లో కూడా శ్రీ జ్యోతుల నెహ్రూ గారు నవీన్ గారు ఓట్లేసి గెలిపించండి మీ సమస్య పరిష్కరిస్తాము డ్రైవర్స్ కాలనీలో అన్ని వసతులు ఏర్పాటు చేసి మీకు పక్కా గృహాలు నిర్మిస్తామని హామీ ఇచ్చారని నేడు ఈ స్థలాలతో మాకు సంబంధం లేదని ఇక్కడ మమ్మల్ని ఖాళీ చేయాలని వేరే వారికి ఇస్తున్నామని మేము చేసుకుంటున్న గృహ నిర్మాణ పనులను రెవెన్యూ పోలీస్ అధికారులచే నిలుపుదల చేసి మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని బాధితులు అందరూ తమ ఆవేదనను పాటంశెట్టి సూర్యచంద్రకు వివరించి న్యాయం చేయాలని కోరారు. బాధితులందరికీ తప్పకుండా అండగా ఉండి సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చేస్తానని సూర్యచంద్ర బాధితులందరికీ ధైర్యం చెప్పారు. ఎన్నికల్లో 25 వేల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చి గృహాలు నిర్మిస్తామని మాయమాటలు చెప్పి నేడు గత 16 సంవత్సరముల క్రితం ఇచ్చిన పట్టాలు రద్దుచేసి పేదల నోట్లో మట్టి కొట్టడం న్యాయం కాదని శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ గారికి జ్యోతుల నవీన్ గారికి మీడియా ద్వారా సూర్యచంద్ర తెలిపారు. తమ అనాలోచిత నిర్ణయాలు మార్చుకోకపోతే బాధితుల పక్షాన వారికి అండగా న్యాయం జరిగే వరకు పోరాడుతామని పాటంశెట్టి సూర్యచంద్ర స్పష్టం చేశారు.

# తిరుమలలో అత్యాధునిక ఆహార పదార్థాల తనిఖీ కేంద్రాలు (ఫుడ్ ల్యాబరేటరీ) ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

హాజరైన టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు, బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ తదితరులు




కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 21 నేటి శుభోదయ:తిరుమలలో శనివారం అత్యాధునిక ఆహార పదార్థాల తనిఖీ కేంద్రాలు (ఫుడ్ ల్యాబరేటరీ) ప్రారంభించిన సీఎం చంద్రబాబు నాయుడు. ఈ కార్యక్రమంలో టిటిడి చైర్మన్ డిఆర్ నాయుడు, ఎమ్మెల్యే టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ మరియు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు, పలువురు ఎమ్మెల్సీలు టీటీడీ అధికారులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మనవడు, మంత్రి లోకేష్ తనయుడు దేవాన్ష్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఈ ల్యాబ్‌లో నీరు, ఆహారపదార్థాలు, ముడి సరకుల నాణ్యతను పరీక్షించనున్నారు అని అన్నారు. శ్రీవారి లడ్డూ, అన్న ప్రసాదాలతో పాటు నెయ్యి, నూనె, పాలు వంటి ముడిసరకుల్లో కల్తీని సూక్ష్మస్థాయిలో పసిగట్టేలా ప్రయోగశాలలు ఆధునిక సాంకేతికతతో కూడిన యంత్రాలను ఏర్పాటు చేశారు. అని దాదాపు రూ. 25 కోట్ల వ్యయంతో అత్యంత ఆధునిక సౌకర్యాలతో ఈ ప్రయోగశాలను నిర్మించారు అని అన్నారు.ఇది దేశంలోనే తొలి అత్యాధునిక ఫుడ్ ల్యాబ్, ఇక్కడ ప్రసాదాల్లో వినియోగించే ముడిసరుకుల్ని పరీక్షించేలా ల్యాబ్ ప్లాన్ చేశారు. ప్రతి నెల 1,000 నుండి 1,500 నమూనాలపై పరీక్షలు నిర్వహిస్తారు. అని నెహ్రూ తెలియజేశారు.తిరుమలలో ఈ ల్యాబ్ ఏర్పాటు కావడం ద్వారా భక్తులకు సురక్షితమైన ప్రసాదాలు అందనున్నాయి. తిరుమలకు వచ్చే భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కల్పించిన అత్యాధునిక సౌకర్యాల్లో భాగమేనని నెహ్రూ తెలియజేశారు.

# 'దుర్గమ్మ సన్నిధిలో సామాన్య భక్తులకే మొదటి ప్రాధాన్యత'

- ఆంధ్రప్రదేశ్ దేవదాయ శాఖ కమిషనర్ శ్రీ కె. రామచంద్రమోహన్



విజయవాడ, మార్చి 21 (నేటి శుభోదయ):-- వివిధ ప్రాంతాల నుండి శ్రీ కనకదుర్గమ్మ వారి దర్శనార్థం ఇంద్రకీలాద్రికి వచ్చే భక్తులతో గౌరవంగా వ్యవహరించాలని ఆంధ్రప్రదేశ్ దేవదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్రమోహన్ ఆదేశించారు.- శనివారం ఉదయం ఇంద్రకీలాద్రి అభివృద్ధి పనులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం మధ్యాహ్నం ఆలయ ఏఈవో, సూపరెండెంట్లు, ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సిబ్బందితో కమిషనర్ ఇంద్రకీలాద్రిపై తిరుమల తిరుపతి దేవస్థానం తరహా ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందింప చేయాలని, ఆలయ ప్రవేశ ద్వారం నుండి దర్శనం భక్తులు ముగించుకొని బయటికి వెళ్లే వరకు పూర్తి ఆధ్యాత్మికతతో నిండి, ఆహ్లాదకరంగా ఆలయ పరిసర ప్రాంతాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు.- ఆలయ ఈవో అన్ని విభాగాల అధికారులతో కలిసి వారానికి ఒకసారి క్షేత్రస్థాయి పరిశీలన చేసి, అన్ని విషయాలు గమనించి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని మేధో మధనం జరిపి, సమస్యలు పరిష్కారం చేసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు.- ఆన్ లైన్ సేవల పెంపుదల, ఐవిఆర్ ఎస్ సర్వే ద్వారా ప్రభుత్వం అన్ని విషయాలు సమగ్రంగా తెలుసుకొని, భక్తులకు మెరుగైన సేవలు అందే విషయంలో ఇక్కడ పరిస్థితి మెరుగు పర్చాలని ఆదేశించిందని తెలిపారు.- భక్తులకు సమాచారం అందజేసే సైన్ బోర్డులు సమగ్రంగా సమాచారం అందించే విధంగా ఉండాలని, సైన్ బోర్డులన్నీ ఒకే తరహాలో ఉండి భక్తులకు సులభతరంగా అర్థమయ్యే రీతిలో ఉండాలని, మైక్ ప్రచారం కూడా సామాన్యులకు అర్థం అయ్యేలా ఉండాలని రామచంద్ర మోహన్ ఆదేశించారు.- వన్ టౌన్ శనేశ్వరస్వామి ఆలయం దగ్గర గల పార్కింగ్ ప్రదేశం నుండి కొండ పైకి దేవస్థానం బస్సులు ఏర్పాటు చేయాలని, భక్తుల సౌకర్యార్థం అక్కడ వారి వాహనాలు పార్కింగ్ చేసుకొని, ఏసీ బస్సులలో కొండ పైకి చేరేలా తక్షణ చర్యలు తీసుకోవాలని, బస్సుల ఏర్పాటుకు అనుమతి మంజూరు చేస్తానని కమిషనర్ పేర్కొన్నారు. - మహా మండపం నుండి శివాలయం వెళ్లే మెట్లు మార్గం పక్కన గోడను ఆనుకొని భక్తుల సౌకర్యార్థం నాలుగు లిఫ్టులు ఏర్పాటు చేయాలని కమిషనర్ ఆదేశించారు. - మహా మండపం ఎంట్రన్స్ నుంచి లిఫ్ట్ కు చేరే మార్గంలో భక్తులు కూర్చొనే విధంగా అవసరమైన స్టీల్ చైర్స్ ఏర్పాటు చేయాలని,ఆ ప్రాంతం అంతా ఆధ్యాత్మిక వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు.- శ్రీ కనకదుర్గనగర్ లో భక్తులు సౌకర్యం కొరకు వేసవి ఎండ నుండి ఉపశమంగా అవసరమైన కార్పెట్లు, కూల్ పెయింట్ చేయించాలని రామచంద్ర మోహన్ ఆదేశించారు. - దేవస్థానంలో అనవసర ఖర్చులు తగ్గించుకోవాలని, అదే సమయంలో భక్తులకి అవసరమైన ఏర్పాట్లు చేయడంలో ఏమాత్రం వెనకాడ వద్దని కమిషనర్ స్పష్టం చేశారు. - దేవస్థాన సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది భక్తులతో ప్రవర్తించే విధానంలో మార్పు రావాలని, సెక్యూరిటీ సిబ్బంది పనితీరు పై పలు పిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఆ చెడ్డ పేరు పోయేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్రవర్తించాలని కమిషనర్ కోరారు.- దేవస్థానంలో అవసరం లేని సామాగ్రి తీసివేయాలని, అనవసర ఫ్లెక్సీ బోర్డులు తొలగించాలని, పారిశుధ్య ఏర్పాట్లు బాగుండేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు. దేవస్థానంలో సెక్యూరిటీ గార్డులు క్షేత్రస్థాయిలో ఉన్నారా లేదా అనేదానిమీద టాగ్ లను సెక్యూరిటీ గార్డులకి కేటాయించాలని కమిషనర్ ఆదేశించారు. - భక్తుల కోసం క్యూ లైన్ లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, త్రాగునీరు, మరుగు దొడ్లు వంటి సౌకర్యాలు ఎలా ఉన్నాయి అనేది ప్రతీ ఉద్యోగి పరిశీలన చేయాలని, సిబ్బంది ఐకమత్యంతో ఉండి, భక్తులకు కల్పించే సౌకర్యాల పై అందరూ అన్ని విషయాల్లో ఉమ్మడి బాధ్యత కలిగి ఉంటే అటు దేవాలయంకు ఇటు సిబ్బందికి మంచి పేరు వస్తుందని కమిషనర్ అన్నారు.- ధర్మకర్తల మండలి సమావేశంలో ఆమోదించిన తీర్మానాల అమలు పై ఎప్పటికప్పుడు చైర్మన్, ధర్మకర్తలకు తగు సమాచారం ఉండాలని, దేవస్థానం సిబ్బంది, ధర్మకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని రామచంద్ర మోహన్ కోరారు. - వారం రోజుల్లో ఖచ్చితంగా అన్ని విషయాల్లో మార్పు కనిపించాలని, భక్తుడే సుప్రీం గా భావించి అన్ని విభాగాల సిబ్బంది బాధ్యత గా పనిచేయాలని, లేదంటే చర్యలు తప్పవని దేవదాయ కమిషనర్ తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.ఈ సమావేశంలో ధర్మకర్తలమండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ(గాంధీ), ఈవో వి.కె. శీనానాయక్, ధర్మకర్తలు అవ్వారు శ్రీనివాసరావు, జీవి నాగేశ్వరరావు, టి హరికృష్ణ, ఇంజినీరింగ్ అధికారులు, ఆలయ ఏఈవోలు, సూపరెండెంట్లు పాల్గొన్నారు.

## కోరుకొండలో భక్తిశ్రద్ధలతో 'రంజాన్' పండుగ వేడుకల

- మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లిం సోదరులు...



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె.);తూర్పుగోదావరి జిల్లా మండల కేంద్రమైన కోరుకొండ స్థానిక మోతి మసీదులో.. శనివారం ఉదయం ముస్లిం సోదరు అందరూ రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. నెలరోజులపాటు కఠోరంగా జరిగిన ఉపవాస దీక్షలు శుక్రవారం రాత్రి నెలవంక దర్శనంతో ముగిసాయి.. అనంతరం శనివారం ముస్లిం సోదరులందరూ రంజాన్ పండుగను ఘనంగా భక్తిశ్రద్ధలతో జరిపారు. ఈ సందర్భంగా మసీదు గురువు సయ్యద్ ఇస్మాయిల్ ముస్లింలందరి చేత ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ చదివించారు. నమాజ్ అనంతరం ఒకరినొకరు ఆలింగణం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పుకున్నరు. ఈ సందర్భంగా పేదలకు పిత్రదానం, మిఠాయిలు సేమియాలు పంచారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు అధ్యక్షులు షేక్ బాషా, సుభాన్ సాహెబ్, ఇర్ఫాన్, మొహుద్దీన్, మాజీ వక్ఫ్ బోర్డ్ సభ్యులు బిజిలానీ, నవీన్, ఇబ్రహీం, భాష, సిలార్, బాబీ, తదితర ముస్లిం సోదరులు, మతపెద్దలు, మైనార్టీ నాయకులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 15 ఏళ్ల నిరీక్షణకు తెర

-రామవరప్పాడులో బీటీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే యార్లగడ్డ



విజయవాడ మార్చి 21( ఆజయ్ నారగాని - నేటి శుభోదయ ) రామవరప్పాడులో గత 15 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కట్టపై రహదారి సమస్యకు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పరిష్కారం చూపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, ఈ ప్రాంతంలో బీటీ రోడ్డు పనులను స్థానిక కూటమి నాయకులతో కలిసి ప్రారంభించి, పనుల పురోగతిని పరిశీలించారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు ప్రాంతాల్లో కట్టలపై నివసిస్తున్న సుమారు 20 వేల మందికి రవాణా సౌకర్యాలు మెరుగుపడనున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఇంతకాలం సరైన రహదారి లేక ప్రజలు హైవేకు చేరుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అనేక ప్రమాదాలు కూడా చోటుచేసుకున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పని చేసిన ప్రజా ప్రతినిధులకు ఎన్నో సార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని, అయితే యార్లగడ్డ వెంకట్రావు గెలిచిన



వెంటనే స్పందించి పనులు ప్రారంభించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే వారి దీర్ఘకాల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణంతో పాటు ప్రాంతీయ అభివృద్ధిపై కూడా ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించారు. సిఎస్ఆర్ నిధులతో రామవరప్పాడులో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన మోడ్రన్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా, పేద ప్రజలకు తక్కువ ధరలో భోజనం అందించేందుకు త్వరలోనే అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభివృద్ధి పనులను పర్యవేక్షించారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు

- గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

-రంజాన్ పండుగను ముస్లిం సోదరులందరూ సంతోషంగా జరుపుకోవాలి.

-అల్లా దైవం దీవెనలతో మానవాళికి సకల శుభాలు, కలగాలి.



గుడివాడ, మార్చి 21( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ముస్లిం సోదరులందరికీ గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను ముస్లింలందరూ ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలను అందుకోవాలని ఆకాంక్షించారు.నెల రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లింలు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని సేవలకు మించి మానవ సేవ అత్యున్నతమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకిక వాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు ఎమ్మెల్యే రాము.అల్లాహ్ దీవెనలతో ప్రజలకు, ప్రపంచ మానవాళికి సకల శుభాలు కలగాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే రాము ముస్లిం సోదరులకు మరోసారి ఈద్ ముబారక్ చెబుతూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడు ఏలూరులో రైతు సంఘం రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘ సమావేశం



ఏలూరు, నేటి శుభోదయ ::: ఈనెల 22న ఉదయం 10 గంటలకు ఏలూరులోని యూటీఎఫ్ భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ తెలియజేశారు. శనివారం ఏలూరు పవర్ పేట అన్నే భవనంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఏలూరులో మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభలు జూన్ 3, 4,5 తేదీలలో నిర్వహిస్తున్నామని, ఈ మహాసభ అన్ని విధాలుగా జయప్రదం అయ్యేందుకు అన్ని పంటల రైతు సంఘాల నాయకులు, ప్రజా సంఘాలు, ఉద్యోగ,కార్మిక సంఘాల నాయకులు, పెద్దలు,ప్రముఖులతో రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆహ్వాన సంఘం సమావేశంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నేడు రైతుల వ్యవసాయం సంక్షోభంలో ఉందని, రైతాంగం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు రక్షణ, వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం రైతు సంఘం కృషి చేస్తానని వివరించారు. చారిత్రాత్మకమైన రైతు ఉద్యమాలు రైతు సంఘం ఆధ్వర్యంలో సాగాయని గుర్తు చేశారు. అన్ని పంటల రైతుల వేదికగా పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం అయ్యేందుకు అందరూ సహకరించాలని కోరారు.

## గన్నవరం, రామవరప్పాడుల్లో అత్యాధునిక పోలీస్ స్టేషన్ల నిర్మాణం

-శాంతిభద్రతలకు కట్టుదిట్టమైన చర్యలు విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం, మార్చి 21( అజయ్ నారగాని - నేటి శుభోదయ) నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని, ప్రజల భద్రత విషయంలో ఎటువంటి రాజీ ఉండదని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శనివారం గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో గన్నవరం డీఎస్పీ చలసాని శ్రీనివాస్, గన్నవరం సీఐ శివ ప్రసాద్, హనుమాన్ జంక్షన్ సీఐ ఎల్. రమేష్, ఆత్కూరు ఎస్ఐ లక్ష్మీ నరసింహమూర్తితో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే శాంతిభద్రతల పరిస్థితిని సమగ్రంగా సమీక్షించి, పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్న గన్నవరం పోలీస్ స్టేషన్‌ను రూ.3 కోట్ల వ్యయంతో అన్ని ఆధునిక సదుపాయాలతో కూడిన జి +3 భవనంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. తన హయాంలోనే ఈ నిర్మాణాన్ని పూర్తి చేస్తానని స్పష్టం చేశారు. ఈ నిర్మాణానికి అవసరమైన నిధులను ప్రభుత్వంపై భారం లేకుండా సి. ఎస్. ఆర్ నిధులు మరియు ఎన్నారైల సహకారంతో సమీకరించి, త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఇందుకోసం రూపొందించిన నిర్మాణ ప్రణాళికను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. విజయవాడ రూరల్ పరిధిలోని 9 గ్రామాల ప్రజల సౌకర్యార్థం రామవరప్పాడులో నూతన పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన స్థల పరిశీలన ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించారు. ఈ పోలీస్ స్టేషన్ ఏర్పాటుతో స్థానిక ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తొలగి, పోలీస్ సేవలు మరింత వేగంగా, సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అలాగే, ఆత్కూరులో కొత్తగా నిర్మించిన పోలీస్ స్టేషన్‌ను త్వరలో హోమ్ మంత్రి అనితతో కలిసి ప్రారంభించనున్నట్లు తెలిపారు.

## ఘనంగా శ్రీవిద్య స్కూలు వార్షికోత్సవం వేడుకలు

గోకవరం-నేటిసుబోదయ. మండల కేంద్రమైన గోకవరంలో ప్రముఖ విద్యాసంస్థ శ్రీ విద్య ఇంగ్లీష్




మీడియం స్కూల్ నందు స్కూల్ చైర్మన్ దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా గోకవరం సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు



పాల్గొన్నారు. విద్యలో అధిక ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అతిధుల చేతులమీదగా బహుమతులు అందచేశారు . ఆట పాటలతో చిన్నారులు అలరించారు. చిన్నారులు చేసిన నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు చూసి వారి తల్లిదండ్రులు ఉప్పొంగిపోయారు చిన్నారులు వేసే నృత్యాలు చుపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య స్కూలు ప్రారంభించిన అతి తక్కువ కాలంలోనే ప్రిన్సిపాల్ దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంత అభివృద్ధి చెందిదంటే తెలుస్తుంది స్కూలు విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఆయన చేస్తున్న కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈకార్యక్రమంలో పాలంకి సాయిబాబా




మాస్టర్ , టీడీపీ నాయకులు పులపర్తి బుజ్జి , గునిపే భరత్ , పోసిన ప్రసాద్, అరిసేపు రాంబాబు, రాయి వీరభద్రరావు, దాసరి చిన్న సతీష్, కర్రి శివ హనుమాన్ , దేవీపట్నం సర్పంచ్ పోసిబాబు , తంటికొండ సర్పంచ్ బదిరెడ్డి సత్యనారాయణమ్మ అప్పన్న దొర , దేవస్థానం మాజీ చైర్మన్ బదిరెడ్డి రాంబాబు , గంధము మణికంఠ, స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సమసమాజ స్థాపనే లక్ష్యం గా యుటిఎఫ్. వ్యవస్థాపకులు మహానేత అప్పారి వెంకటస్వామి



- యుటిఎఫ్. కూనవరం :-కూనవరం: మార్చి21: (నేటి శుభోదయం ) మండలంలో పెదార్కూరు కాలనీలో యుటిఎఫ్. మండల అధ్యక్షులు. అనిగె. నాగేశ్వరావు అధ్యక్షతన యు. టి. ఎఫ్. వ్యవస్థాపకులు మహానేత అప్పారి. వెంకటస్వామి 26 వ వర్ధంతి సభను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మండల ఇంచార్జి. జిల్లా కార్యదర్శి యు. వెంకటనారాయణ మాట్లాడుతూ యుటిఎఫ్. సంఘాన్ని ఆ రోజుల్లో ఒక చారిత్రక అవసరం నేపథ్యంలో సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని ప్రాంతాలలో, అన్ని క్యాడర్లు, మేనేజ్మెంట్లు కలిపి హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా అధ్యయనం, అధ్యాపనం సామాజిక స్పృహ వంటి ఆశయాలు దృష్టిలో ఉంచుకుంటూ, ప్రభుత్వ విద్యా రంగాన్నీ బలోపేతం చేయడానికి, ఉపాధ్యాయ సమస్యలు పరిస్కారం కోసం నిరంతరం యు. టి. ఎఫ్. కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలోనే అతిపెద్ద సంఘంగా యూటిఎఫ్. ఆవిర్భావించడానికి కారకులు అప్పారి వెంకటస్వామి గారని కొనియాడారు. సంఘం కోసం తన 14సంవత్సరాలు సర్వీస్ ను త్రుణప్రాయంగా త్యాగం చేసి తన జీవితాన్ని, జీతాన్ని సంఘం కోసం ధారపోసిన మహానేత, ఆర్థిక క్రమశిక్షణకు మారుపేరు అని తెలిపారు.ఈ కార్యక్రమం లో యు. టి. ఎఫ్. మండల ప్రధాన కార్యదర్శి పి. కన్నారావు, మండల కోశాధికారి యం. రాంబాబు, కుమారి, ఆనంద్, గీతా ప్రియాంక, మహాతి,తదితరులు పాల్గొన్నారు.

# గోవాలో కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించిన జగ్గంపేట కళాకారుణిలు

**మాకు అన్ని విధాలా సహకరిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు కృతజ్ఞతలు.**

**కూచిపూడి నృత్య గురువు ముళ్ళపూడివిజయలక్ష్మి**



కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 21 నేటి శుభోదయ :తెలుగు వారి జీవనాడి కూచిపూడి అని కూచిపూడి నాట్యాన్ని , తెలుగు వారి పెద్ద పండగ అయినటువంటి ఉగాది రోజున మా గురువు కళారత్న డా చింతా రవిబాలకృష్ణ సారధ్యంలో వారి శిక్షణలో వారి నేతృత్వంలో గోవా మహానగరంలో కూచిపూడి నాట్య వైభవాన్ని ప్రదర్శించామని ఉగాది రోజున ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ, గోవా తెలుగు అసోసియేషన్ సంయుక్త నిర్వహణలో ఈ కార్యక్రమాలు జరిగాయని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన తెలుగు బిడ్డ గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు ముఖ్యఅతిథిగా ఈ నృత్యాన్ని చూసి గవర్నర్ కళాకారుణిలను ప్రశంసలు అందించి అభినందించారు.కూచిపూడి నృత్య గురువు విజయలక్ష్మి తెలియజేశారు. ఈ సందర్భంగా జగ్గంపేట చేరుకున్న ఆమె మాట్లాడుతూ ఉగాది వేడుకల్లో మా పాప గురువు బృందంతో కూచిపూడి నృత్య ప్రదర్శన చేయడానికి గోవా ముఖ్య పట్నం పనాజీ వెళ్లడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా జగ్గంపేట కళాకారుణిలు ప్రదర్శించినటువంటి కూచిపూడి నృత్యాన్ని తిలకించిన ప్రేక్షకులు మంత్రముగ్ధులయి మమ్ములను మనసుపూర్తిగా ఆశీర్వదించి ప్రతీ ప్రదర్శనకు స్టాండింగ్ ఒవేషన్ ఇవ్వడం జరిగింది అని ఎక్కడో గోవా రాష్ట్రంలో మాకు జరిగిన ఈ గౌరవానికి మా సంతోషానికి అవధులు లేవు అని మా ప్రదర్శనలు ఎల్లప్పుడూ ఇలాగే సంపూర్ణ మద్దతు కలగాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామని మాకు అన్ని విధాలా సహకరిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు కృతజ్ఞతలు. కూచిపూడి నృత్య గురువు ముళ్ళపూడి.విజయలక్ష్మి.ఉగాది పండగ రోజున ఇంతటి గొప్ప అవకాశం ఇచ్చినటివంటి మా గురువుగారుఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డ్ గ్రహీత ఎతీ.చింతా రవిబాలకృష్ణ కి, తెలుగు భాషా సాంస్కృతిక శాఖ వారికి , అలాగే తెలుగు సంఘం గోవా వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుకుంటు కూచిపూడి నృత్య టీచర్ ముళ్ళపూడి విజయలక్ష్మి తెలియజేశారు.




## బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు బాపట్ల సర్కిల్ సిఐ హరికృష్ణ ఆధ్వర్యంలో చందోలు ఎస్ఐ మర్రి వెంకట శివ కుమార్ పల్లె నిద్ర కార్యక్రమాన్ని రెడ్డిపాలెం ఎస్సీ కాలనీ చందోలు గ్రామంలో నిర్వహించారు



బాపట్ల నేటి శుభోదయమార్చ్ 21 :ఈ కార్యక్రమంలో ఎస్సై మర్రి వెంకట శివకుమార్ మాట్లాడుతూ విద్య ద్వారానే జీవితాలు మారుతాయని, ప్రతి తల్లితండ్రులు తమ పిల్లలను చదివించి సమాజంలో మంచి స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. విద్యతోనే మన జీవితాలు, మన సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. అలాగే, ఫోక్సో కేసులు (బాలలపై జరిగే దౌర్జన్యాలు) పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తల్లిదండ్రులు పనికి వెళ్లే సమయంలో చిన్న పిల్లల్ని పెద్దవారికి అప్పగించాలని సూచించారు. సైబర్ మోసాలు పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎటువంటి వ్యక్తులకి ఓటీపీలు ,బ్యాంకు వివరాలు, ఆధార్ నెంబర్లు తెలియజేయరాదని హెచ్చరించారు. ఏటీఎంలో డబ్బులు డ్రా చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 112 నెంబర్ కి కాల్ చేసి పోలీసుల సహాయం పొందవచ్చని, అలాగే శక్తి యాప్ ద్వారా మహిళల అత్యవసర పరిస్థితుల్లో రక్షణ పొందవచ్చని తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు వినియోగించే లేదా అమ్మే వ్యక్తుల గురించి 1972 నెంబర్ కి సమాచారం ఇవ్వమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు తమ కుమారుల కోడలు లేదా కుటుంబ సభ్యులుచే వేధింపులకు గురైనప్పుడు వెంటనే పోలీసుల సహాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చందోలు ఎస్సై మర్రి వెంకట శివకుమార్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తగిలి హాస్పిటల్ లొ చికిత్స పొందుతూ.సిఫ్ట్ ఆపరేటర్ మృతి



కాకినాడ జిల్లా, జగ్గంపేట మర్చి 21 నేటి శుభోదయ:గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన రామకుర్తి వీర చక్రధర ప్రసాద్ వయసు 41 సంవత్సరాలు సుమారు 17 సంవత్సరాల నుండి బొర్రంపాలెం గ్రామంలో ఉన్న ఎలక్ట్రికల్ సబ్స్టేషన్ నందు సిఫ్ట్ ఆపరేటర్ గా పనిచేస్తున్నట్లు, దివి 15.03. 2026 వ తేదీన ఉదయం 8:30 గంటల సమయంలో డ్యూటీ లో భాగంగా 33 కెవి ఫీజ్ మారుస్తూ ఉండగా, ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి గాయాలయి, కాకినాడ ప్రైవేట్ ఆస్పత్రిలో లో చికిత్స పొందుతూ చనిపోయినట్లు మృతులు అన్నయ్య అయిన రామకుర్తి శ్రీమన్నారాయణ ఇచ్చిన రిపోర్టుపై గండేపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గండేపల్లి ఎస్ ఐ.శివనాగబాబు తెలిపారు

# వేములపాడు వీ.కే వెంకటరామిరెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం




రక్తదానం అనేది ఇంకొకరికి ప్రాణదానం :: వీకే ప్రదీప్ రెడ్డి యాడికి మార్చి 21 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండలంలోని వేములపాడు గ్రామంలో మార్చి 24వ తేదీ మంగళవారం వికే వెంకటరామిరెడ్డి ఇంటి ఆవరణంలో ఉదయం 9 గంటల నుండి మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. దివంగత వికే వెంకటరామిరెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయవలసిందిగా దివంగత వీకే వెంకటరామిరెడ్డి కుమారుడు వీ.కే. ప్రదీప్ రెడ్డి. ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు రక్తం అవసరం ఉండి ఎంతోమంది గర్భిణీలు, ప్రమాదాల్లో గాయపడిన వారు , తల సేమియా పిల్లలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. కనుక ప్రతి ఒక్క మనిషి ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల ఎంతోమందికి ప్రాణాలు కాపాడిన వారు అవుతారని వీ.కే. ప్రదీప్ రెడ్డి తెలిపారు. ఈ రక్తదాన కార్యక్రమానికి వికే అభిమానులు, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా వీ.కే. ప్రదీప్ రెడ్డి మండల ప్రజలను కోరారు.

# ‘అవగాహన లేమి కలిగిన రెవెన్యూ సిబ్బంది తప్పిదమే కోరుకొండ భూములకు శాపమైంది

**– ప్రజా ప్రతినిధులు, అధికారులు తగిన శ్రద్ధ చూపకపోవడం ఇంకా అన్యాయం...!!**

**– కోరుకొండ 22ఏ భూములపై మాజీ అధికారి జితేంద్ర సంచలన వ్యాఖ్యలు..!?**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);తూర్పుగోదావరి జిల్లా చారిత్రాత్మక కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చెందిన సుమారు 259 ఎకరాల భూమి ప్రస్తుతం రెవెన్యూ వివాదంలో చిక్కుకుంది. దశాబ్దాల క్రితమే రైతులకు దక్కిన ఈ భూములను, 2016లో అకస్మాత్తుగా నిషేధిత జాబితా (22ఏ) లో చేర్చడంపై సర్వత్రా విమర్శలువ్యక్తమవుతున్నాయి.నేపథ్యం: 1950 సెటిల్‌మెంట్ సర్వే 1950లో నిర్వహించిన సెటిల్‌మెంట్ సర్వే సమయంలో ఆయా భూములను సాగు చేసుకుంటున్న రైతులకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసింది. అప్పట్లో ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం..... ఆ భూములపై రైతులకు పూర్తి హక్కులు కల్పించబడ్డాయి. అప్పటి నుండి రైతులు శిస్తు చెల్లిస్తూ, క్రయవిక్రయాలు కూడా చేసుకుంటూ వచ్చారు. గత ఎనిమిదేళ్ల క్రితం (2016 లో ) రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి వాస్తవాలను పరిశీలించకుండా ఈ 259 ఎకరాలను ఆలయ భూములుగా పరిగణించి 22ఏ జాబితాలో చేర్చారు. దీనివల్ల రైతులకు, స్థానికులకు ఆ భూములపై ఉన్న అమ్మకం, కొనుగోలు మరియు బ్యాంకు రుణాల హక్కులు పూర్తిగా నిలిచిపోయాయయని మాజీ రెవెన్యూ అధికారి జితేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు.

**- ఈ అంశంపై మాజీ రెవెన్యూ అధికారి జితేంద్ర తీవ్రంగా స్పందించారు ;**

‘1950 నాటి సెటిల్‌మెంట్ రికార్డులు స్పష్టంగా ఉన్నప్పటికీ, రెవెన్యూ సిబ్బంది చేసిన అత్యుత్సాహం లేదా పొరపాటుతో ఈ భూములు 22ఏ లోకి వెళ్లాయి. ఇది ముమ్మాటికీ అధికారుల తప్పిదమే. దీనివల్ల వందలాది రైతు కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని జితేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుమారు 1.5 లక్షల ఎకరాల భూములను 22ఏ జాబితా నుండి తొలగించే ప్రక్రియను ప్రారంభించింది. ఈ క్రమంలో కోరుకొండ రైతులకు కూడా న్యాయం జరగాలని స్థానికులు కోరుతున్నారు. 1950 నాటి రికార్డులను ఆధారంగా చేసుకుని.. కలెక్టర్ స్థాయి కమిటీ ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రముఖ ఆధ్యాత్మికరాలు, పశ్చిమగోనగూడెం మాజీ సర్పంచ్

**‘అల్లు జయశ్రీ‘ కి ‘మద్దూరి అన్నపూర్ణయ్య‘ పురస్కారం..!!**

**– రాజకీయ,ఆధ్యాత్మిక సేవలో ‘అల్లు‘ కుటుంబం..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); స్వాతంత్ర సమరయోధులు స్వర్గీయ మద్దూరి అన్నపూర్ణయ్య 127వ జయంతి ఉత్సవాలలో అన్నపూర్ణయ్య పురస్కారాన్ని రాజకీయ ఆధ్యాత్మికవేత అల్లు జయశ్రీ రామకుమార్ కి ఇవ్వడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం ధర్మం చర హాలు లో మాజీ మినిస్టర్ డొక్కా, మాజీ ఎమ్మెల్యే రౌతూ ఆధ్వర్యంలో ఆమెకు ఈ అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శనివారం కోరుకొండ మండలంలోని పలువురు అన్నపూర్ణయ్య పురస్కార గ్రహీత ‘అల్లు‘ ని కలిసి అభినందనలు తెలియజేశారు. జయశ్రీ పశ్చిమ గోనగూడెం సర్పంచ్ గా కొనసాగుతూ, భార్యాభర్తలు ఇరువురు రాజకీయాల్లో చక్కగా రాణించారు. భర్త మరణంతో రాజకీయాలకు స్వస్తిపలికి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ‘అల్లు‘ నెల రోజుల పాటు తిరుప్పావై ఉపన్యాసాలు, మూడు సంవత్సరాలు గీతామిషన్ లో గీతా జయంతి ఉత్సవాలలో ఉపన్యాసాలు,రాజమండ్రి, కోరుకొండ పరిసర గ్రామాలు, హైదరాబాద్,బెంగళూరు,వైజాగ్, వరంగల్,ఖమ్మం మొదలైన ప్రాంతాలలో 1,000 కు పైగా శ్రీసాయి అఖండ నామ జప యజ్ఞం, సత్సంగముల నిర్వహించారు. హిందూ సంస్కృతి సాంప్రదాయాల పట్ల మక్కువతో పిల్లలకు ఉచితంగా పుస్తకాలు అందజేసి హనుమాన్ చాలీసా,భగవద్గీత నేర్పించటం,పెద్దలకు ఉచితంగా విష్ణు లలితా సహస్రనామ స్తోత్రం, భగవద్గీత తిరుప్పావై, సుందరకాండ పుస్తకాలు అందజేసి నేర్పించడం,25 సంవత్సరాల క్రితం నుంచి రామజన్మభూమికి సంబంధించిన కార్యక్రమాలలో పాలు పంచుకోవటం చేస్తున్నారు.పిల్లలకు వేసవిలో క్లాస్ లు నిర్వహించి, యోగా, హిందూ ధర్మం, సత్ ప్రవర్తన గురించి తెలిపి, వారికి మల్టీ గ్రెయిన్ పౌష్టికాహారం అందించడం. మరి ముఖ్యంగా కాకినాడ, దుబాయ్,హైదరాబాద్ కు చెందిన 4గురు గురువులతో కలిసి ఫేస్బుక్, టెలిగ్రాం, వాట్సాప్ వంటి మాధ్యమాల ద్వారా మూడు ఏళ్ల నుండి ప్రతీరోజూ ఐదువేల మంది పెద్దలకు మూడు ఆవృత్తాలు భగవద్గీత నేర్పి ,చర్చా కార్యక్రమం కొనసాగిస్తున్నారు.కోరుకొండ సాయిబాబా ఆలయానికి స్థలం ఇవ్వటమే కాకుండా ఆలయ అభివృద్ధికి కృషి చేసి, 25 సంవత్సరాలు పైగా, అన్నదానం, పారాయణలు, పర్వదినాలలో అన్న సమారాధనలు నిర్వహించి,ఎందరినో అన్నసమారాధన చేయడానికి ప్రోత్సహించేవారు. ఈ ఆధ్యాత్మిక అంశాలన్నిటిని పరిగణలోకి తీసుకొని మద్దూరి అన్నపూర్ణయ్య సేవా సమితి, ఆధ్యాత్మిక విభాగంలో అన్నపూర్ణ పురస్కారాన్ని అందజేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అల్లు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, హిందూ ధర్మ ప్రచారానికి మరింత కృషి చేస్తానన్నారు.



# బాపట్ల జిల్లా, చందోలు పోలీస్ స్టేషన్



**దొంగతనం కేసును ఛేదించిన చందోలు పోలీస్ అధికారులు**


**పడిపూట నేరాలకు పాల్పడే నిందితుడు అరెస్ట్**

**రూ.2.45 లక్షల విలువైన సొత్తు రికవరీ**

బాపట్ల నేటి శుభోదయ మార్చ్ 21:హైదరాబాద్‌లో బౌన్సర్‌గా పనిచేసి దొంగగా మారిన నిందితుడు కేసు నమోదు చేసిన 24 గంటలోనే చేదించిన పోలీసులు అభినందించిన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ కేసు వివరాలను వెల్లడించిన బాపట్ల డిఎస్పి పి జగదీష్ నాయక్ చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్డిపాలెం గ్రామంలో జరిగిన పగటిపూట ఇంటి దొంగతనం కేసును బాపట్ల పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు. ఫిర్యాదు అందిన 24 గంటల్లోపే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితుడిని అరెస్ట్ చేసి, చోరీకి గురైన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు బాపట్ల డీఎస్పీ పి.జగదీష్ నాయక్ వెల్లడించారు. శనివారం చందోలు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ గారు కేసు వివరాలను వెల్లడించరు. రెడ్డిపాలెం గ్రామంలో ఒక వ్యక్తి బాధితురాలి ఇంటికి వచ్చి “మీ అబ్బాయి నాకు డబ్బులు ఇవ్వాలి“ అని నమ్మబలికాడు. ఫోన్ లో ఆమె కుమారుడే మాట్లాడుతున్నాడని భ్రమింపజేసి రూ. 1400 నగదు తీసుకున్నాడు. అనంతరం ఆమెను మాటల్లో పెట్టి పాల ప్యాకెట్ల కోసం పంపించి, ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న రూ. 2.45 లక్షలు విలువగల 21 గ్రాముల బంగారు గొలుసు దొంగిలించి పరారయ్యాడు. జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పి పి. జగదీష్ నాయక్ సూచనలతో బాపట్ల రూరల్ సిఐ బి.హరికృష్ణ పర్యవేక్షణలో, చందోలు ఎస్ఐ ఎం.వి. శివకుమార్ నేతృత్వంలో ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టింది. శనివారం ఉదయం 10:30 గంటల సమయంలో ఎన్ హెచ్ 216 రెడ్డిపాలెం టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, ఆటో దిగి పారిపోతున్న నిందితుడు అట్లా భారత్ రెడ్డి, 35 సం. లు పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. అతని వద్ద నుండి దొంగిలించిన బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు గతంలో హైదరాబాద్‌లో సినిమా ఫీల్డ్‌లో బౌన్సర్‌గా పనిచేశాడు. చెడు వ్యసనాలకు బానిసై పగటిపూట దొంగతనాలు చేయడాన్ని అలవాటుగా మార్చుకున్నాడు. ఇతనిపై గతంలో బాపట్ల జిల్లా చెరుకుపల్లి పోలీస్ స్టేషన్‌లో కూడా ఒక దొంగతనం కేసు నమోదై ఉంది. నేరం జరిగిన స్వల్ప కాలంలోనే నిందితుడిని పట్టుకున్న డీఎస్పీ పి.జగదీష్ నాయక్, సి.ఐ హరికృష్ణ, ఎస్ఐ శివకుమార్, హెడ్ కానిస్టేబుల్ వాకా శ్రీనివాసరావు, డి. సోమయ్యలను జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. అపరిచిత వ్యక్తులు ఇంటికి వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండాలి. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని డిఎస్పి తెలిపారు.

# ఇదీ ఏఐ ప'వార్'!

### యుద్ధ రంగంలోకి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్
### అత్యంత శక్తివంతమైన ఆయుధంగా కొత్త సాంకేతికత
### ఏఐ ఆధారిత ఆయుధాలకు బిలియన్ల కొద్దీ డాలర్ల వ్యయం




ఉక్రెయిన్ మొదలు పశ్చిమ ఆసియా వరకు జరుగుతున్న యుద్ధాలలో సైన్యాలు కేవలం డేటా విశ్లేషణకే పరిమితం కాకుండా తమ లక్ష్యాలను వేగంగా గుర్తించడానికి, కదన రంగ సమాచారాన్ని విశ్లేషించడానికి, మిషన్ ప్లానింగ్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వాడుతున్నాయి. అత్యంత శక్తివంతమైన ఆయుధంగా కొత్త సాంకేతికత ఉపయోగ పడుతోంది. దీనివల్ల కేవలం తెర వెనుక ఉండి సమాచారా న్ని విశ్లేషించే స్థాయి నుండి నేరుగా యుద్ధ రంగంలోకి ఏఐ ప్రవేశించినట్టయింది. స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ డేటా ప్రకారం.. 2024లో ప్రపంచ సైనిక వ్యయం 9.4% పెరిగి రికార్డు స్థాయిలో 2.7 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. సైనిక ఖర్చులో ఇంతటి భారీ పెరుగుదల ఇదే మొదటిసారి. ప్రభుత్వా లు ఏఐ ఆధారిత ఆయుధాలు, సైబర్ వార్‌ఫేర్ సిస ?టమ్స్, శాటిలైట్స్, అటానమస్ డ్రోన్ల కోసం బిలియన్ల కొద్దీ డాలర్లను ఖర్చు చేస్తున్నాయి. 2015 నుండి 2024 మధ్య సైనిక వ్యయం 37% పెరగడం గమనార్హం.

#### దేశాల వారీగా సైనిక, ఏఐ వ్యయాలు..

1. అమెరికా: మొత్తం బడ్జెట్ 997 బిలియన్ డాలర్లు (జీడీపీలో 3.40%). 2026 బడ్జెట్‌లో యుద్ధ పరికరాల కొనుగోళ్లు, పరిశోధన కోసం 384 బిలియన్ డాలర్లు కేటాయించారు. అటానమస్, మానవరహిత వ్యవస్థల కోసం ప్రత్యేకంగా 9.8 బిలియన్ డాలర్లు కేటాయించారు.

2. చైనా: మొత్తం బడ్జెట్ 314 బిలియన్ డాలర్లు (జీడీపీలో 1.70%). 2024లో పరిశోధన కోసం చేసిన ఖర్చు 785.9 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది మొదటిసారి అమెరికా కంటే ఎక్కువ. బైడూ, అలీబాబా వంటి పౌర సంస్థల ఏఐ సాంకేతికతను నేరుగా సైనిక వ్యవస్థల్లోకి అనసంధానిస్తున్నారు. మిలిటరీ గ్రేడ్ ఏఐ మోడళ్లకు శిక్షణ ఇవ్వడానికి కంప్యూట్ క్లస్టర్ల కోసం 70 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనున్నారు.

3. రష్యా: మొత్తం బడ్జెట్: 149 బిలియన్ డాలర్లు (జీడీపీలో 6--7%). ఏఐ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టితో 10 ఏళ్ల కాలానికి రక్షణ రంగ ఆధునీకరణ ప్రణాళికను ప్రవేశపెట్టింది.

4. భారత్: మొత్తం బడ్జెట్: 93.5 బిలియన్ డాలర్లు (జీడీపీలో 2.40%). పరిశోధన, అభివృద్ధి కోసం రూ.29,100 కోట్లు కేటాయించారు. డీఆర్‌డీఓ, ఇండియన్ నేవీ కలిసి 'మిషన్ సుదర్శన్ చక్ర'అనే ఏఐ ఆధారిత వాయు రక్షణ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నాయి.

#### యుద్ధ రంగంలో కృత్రిమ మేధ వినియోగం..

1. ఇజ్రాయెల్--గాజా సంఘర్షణ:

ది గోస్పెల్ (హబ్సొరా): ఇది ఒక ఆటోమేటెడ్ టార్గెట్ సిస్టమ్. మానవ మేధస్సు కంటే 50 రెట్లు వేగంగా భవనాలను, మౌలిక సదుపాయాలను గుర్తించగలదు.

లావెండర్: సోషల్ మీడియా సంబంధాలు, సమాచారం ఆధారంగా తీవ్రవాదులుగా అనుమానిస్తున్న వ్యక్తులను గుర్తించడానికి దీనిని ఉపయోగిస్తారు.

వేర్ ఈజ్ డాడీ?: లావెండర్ గుర్తించిన వ్యక్తులు వారి ఇళ్లకు, నిర్దేశిత ప్రాంతానికి చేరుకున్నప్పుడు సైనిక అధికారులకు సమాచారం ఇచ్చే ట్రాకింగ్ సాధనం.

స్మార్ట్ షూటర్స్: డ్రోన్లను అడ్డుకోవడంలో సహాయపడే ఏఐ ఆధారిత గన్--సైట్స్.

2. ఉక్రెయిన్--రష్యా యుద్ధం:

అటానమస్ డ్రోన్లు: రష్యన్ జీపీఎస్ జామింగ్‌ను అధిగమించి లక్ష్యాలను గుర్తించి దాడి చేయడానికి వీటిని వాడుతున్నారు.


మానవరహిత భూ వాహనాలు: సామాగ్రి సరఫరా, సైనికుల తరలింపు, ప్రత్యక్ష యుద్ధం కోసం ఆయుధాలు కలిగిన రోబోలను రంగంలోకి దించారు.

డెల్టా సిస్టమ్: ఇది ఉక్రెయిన్ ప్రధాన యుద్ధరంగ కంప్యూటర్ వ్యవస్థ. ఉపగ్రహాలు, డ్రోన్లు, క్షేత్రస్థాయి నివేదికల నుండి వచ్చే భారీ డేటాను విశ్లేషించి అధికారులకు రియల్ టైమ్ లక్ష్యాల జాబితాను అందిస్తుంది.

3. వెనిజులా

నికోలస్ మదురోను పట్టుకోవడానికి కారకాస్‌లో జరిగిన దాడులను సమన్వయం చేయడానికి ఆంథ్రోపిక్ క్లాడ్ ఏఐని (పలాంటిర్ ఐటీ కంపెనీ ద్వారా) యూఎస్ మిలిటరీ ఉపయోగించినట్లు నివేదికలు చెబుతున్నాయి.

# ఒంటరి.. డిజిటల్ దరి



### ఆత్మీయ స్పర్శ కోసం ప్రపంచవ్యాప్తంగా ఏఐ కంపానియన్ యాప్స్ వాడకం
### డిజిటల్ స్నేహితులతోగంటల తరబడి ముచ్చట్లు పెడుతున్న కోట్లాది మంది
### సాధారణ చాట్‌బాట్స్‌తో పోలిస్తే ఇవి ఎంతో భిన్నం
### అవతలి వ్యక్తుల భావోద్వేగాలనుఅర్థం చేసుకొని స్పందించే లక్షణం వాటి సొంతం

పట్టణీకరణ,పనిఒత్తిడి, మారుతున్న సామాజిక సంబంధాలు.. కారణం ఏదైనా నేటి డిజిటల్ యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కేవలం పనిముట్టుగా మాత్రమే కాకుండా మనుషులకు ఒక 'డిజిటల్ తోడు'గా మారుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఒంటరితనం పెరుగుతున్న నేపథ్యంలో కోట్లాది మంది వినియోగదారులు ఏఐ కంపానియన్ యాప్స్ వైపు మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా 18--30 ఏళ్ల వయసు వారు ఈ యాప్స్‌ను ఎక్కువగా వాడుతున్నారు. ఈ యాప్స మనుషులతో స్నేహితుల్లా లేదా ఒక తోడులా సంభాషిస్తున్నాయి. సాధారణ చాట్‌బాట్స్ కంటే ఇవి భిన్నమైనవి. వినియోగదారుల భావోద్వేగాలను అర్థం చేసుకొని వారికి తగినట్లుగా స్పందిస్తాయి.

#### ఐటీ ఉద్యోగుల వాడకమే అధికం..

వ్యక్తిగత విషయాలను పంచుకోవడానికి, ఒత్తిడిని తగ్గించుకోవడానికి లేదా కేవలం కాలక్షేపం కోసం 'డిజిటల్ స్నేహితుల'తో యూజర్లు గంటల తరబడి గడుపుతున్నారు. ముఖ్యంగా మెట్రో నగరాల్లోని యువత, ఐటీ ఉద్యోగులు వాటిని అధికంగా ఉపయోగిస్తున్నారు. వాటి వాడకం వల్ల వినియోగదారుల్లో 30% నుంచి 50% వరకు సానుకూల మార్పు కనిపిస్తోందని అధ్యయనాలు చెబుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 50 కోట్ల మంది ఏఐ కంపానియన్ యాప్స్ వినియోగిస్తున్నట్లు అంచనా. యూజర్లపరంగా అమెరికా అగ్రస్థానంలో ఉంది.

#### ఇదీ మార్కెట్..

నాస్కామ్ లెక్కల ప్రకారం 2024లోప్రపంచవ్యాప్తంగా ఏఐ కంపానియన్ మార్కెట్ విలువ 28 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇది 30.8% వార్షిక వృద్ధిరేటుతో 2030 నాటికి 140.8 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. గ్రాండ్ వ్యూ రీసెర్చ్ ప్రకారం 2024లోభారత్‌లో ఏఐ కంపానియన్ మార్కెట్ ఒక బిలియన్ డాలర్లుగా ఉంది. 40.4% వార్షిక వృద్ధితో 2030 నాటికి 7.9 బిలియన్ డాలర్లనుతాకుతుందని అంచనా.

#### రోజుకు 45 నిమిషాలు..

‘ భారత్‌లో ఏఐ కంపానియన్ యాప్స్ వినియోగం ప్రపంచ సగటు కంటే 40% వేగంగా పెరుగుతోంది.

‘ సగటున ఒక్కో వినియోగదారు రోజుకు45 నిమిషాల సమయాన్ని వెచ్చిస్తున్నారు.

‘ వినోదం కోసమే కాకుండా ఒత్తిడి తగ్గించుకోవడానికి వాటిని ఎక్కువగా ఆశ్రయిస్తున్నారు.

ఆధారం: నాస్కామ్, సెన్సార్ టవర్, టెక్నావియో, గ్రాండ్ వ్యూ రీసెర్చ్

#### ప్రయోజనాలు ఇవీ..

‘ సామాజికంగా ఒంటరినని బాధపడే వారికి ఈ యాప్స్ 24/7 అందుబాటులో ఉండే స్నేహితుడిలా తోడుంటాయి.

‘ కొన్ని యాప్స్ ఒత్తిడి,ఆందోళన, కుంగుబాటుతగ్గించడానికి 'కాగ్నిటివ్‌బిహేవియరల్ థెరపీ' పద్ధతులను వాడుతూసహాయపడతాయి.

‘ మనుషులతో మాట్లాడితే వారు మనల్ని జడ్జ్ చేస్తారనే భయం ఉంటుంది. కానీ ఏఐతో ఎలాంటి సంకోచం లేకుండా మనసులోని మాటలు పంచుకోవచ్చు.

నష్టాలూ ఉన్నాయి

‘ మన వ్యక్తిగత విషయాలను పంచుకోవడం వల్ల డేటా హ్యాక్ అయ్యే లేదా ప్రకటనల కోసం అమ్ముడయ్యే ప్రమాదం ఉంది.

‘ మనుషుల కంటే ఏఐతోనే ఎక్కువ సమయం గడపడం వల్ల నిజజీవితంలో సామాజిక నైపుణ్యాలు తగ్గిపోయి, మనుషులతో మాట్లాడటం కష్టంగా మారవచ్చు.

‘ మనుషులు ఏఐ స్నేహితులకు బానిసలుగా మారే ప్రమాదం.

‘ ఏఐ ఇచ్చే సలహాలు వాస్తవ విరుద్ధంగా, ప్రమాదకరంగా ఉండే అవకాశం.

# డీప్‌గా మౌనం..!

### పురుషుల కంటే మహిళలకే డీప్‌ఫేక్ ముప్పు
### 62% సంఘటనల్లో మౌనంగా బాధితులు
### ఫిర్యాదుల్లో బెంగళూరు, హైదరాబాద్ టాప్

తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన ఓ ప్రముఖ నటికి సంబంధించిన మార్ఫింగ్ వీడియో 2023లో దేశవ్యాప్తంగా వైరల్ అయింది. ఆమె ముఖాన్ని వేరొక మహిళ శరీరానికి అంటించిన ఆ క్లిప్ భారతీయులకు ఒక చేదు నిజాన్ని చెప్పకనే చెప్పింది. అదేమిటంటే మహిళలకు వ్యతిరేకంగా అత్యంత శక్తివంతమైన ఆయుధాలలో ఒకటిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అవతరించడమే. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ చర్యలు తీసుకునేలోపే ఆ వీడియో 80 లక్షలకుపైగా వ్యూస్‌ను పొందింది. ఈ రెండేళ్లలో ఇటువంటి డీప్‌ఫేక్ కంటెంట్ విస్తృతమైంది. ప్రపంచవ్యాప్తంగా డీప్‌ఫేక్ బాధితుల్లో అత్యధికులు మహిళలే ఉన్నారు. ఏఐ సేఫ్టీ సంస్థ 'పై ల్యాబ్స్'నివేదిక ప్రకారం.. అంతర్జాతీయంగా డీప్‌ఫేక్ బాధితుల్లో 93% మంది మహిళలే. ఇటీవలి కాలంలో మహిళలను లక్ష్యంగా చేసుకుని సృష్టించిన అనధికారిక కృత్రిమ కంటెంట్ ఏకంగా 900% పెరిగింది. భారత్‌లో మహిళలు బాధితులుగా నమోదైన సైబర్ నేరాల ఫిర్యాదులు 2024లో సుమారు 50వేలు ఉండగా.. 2025 నాటికి 80 వేలకు చేరుకున్నాయి. ఫొటోల మార్ఫింగ్, అసభ్యకరమైన డీప్‌ఫేక్ వీడియోలు ఎక్కువగా ఉంటున్నాయి. ఇంటర్నెట్‌లో కనిపిస్తున్న కంటెంట్‌లో డీప్‌ఫేక్ పోర్నోగ్రఫీ అత్యధికంగా ఉంటోంది. వాస్తవ వ్యక్తుల పోలికలు లేకుండా పూర్తిగా కృత్రిమ మేధ ద్వారా సృష్టించిన మహిళా రూపాలు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో విపరీతమైన ఆదరణ పొందుతున్నాయి.



#### మౌనంగా బాధితులు..

మహిళలకు సంబంధించిన 62% డీప్‌ఫేక్ వేధింపుల ఘటనలు అసలు బయటకే రావడం లేదు. సామాజిక వివక్ష, అవమానం జరుగుతుందనే భయంతో బాధితులు మౌనంగా ఉంటున్నారు. ఆన్‌లైన్ వేధింపులను ఎదుర్కొంటున్న భారతీయ మహిళల్లో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ మంది ఎటువంటి చర్యలకు ఉపక్రమించడం లేదు. చాలామంది ఎదురుదాడి చేయడానికి బదులుగా నిశ్శబ్దంగా తమ డిజిటల్ ఉనికిని (సామాజిక మాధ్యమాల వినియోగాన్ని) తగ్గించుకుంటున్నారు. 33% మందికి తమను రక్షించడానికి ఉన్న చట్టాల గురించి కనీస అవగాహన కూడా లేదు.

#### పరిశ్రమలా విస్తరించాయి..

డీప్‌ఫేక్ వీడియోలతో వేధింపులు కేవలం సెలబ్రిటీలకే పరిమితం కాలేదు. విస్తృతంగా ప్రచారంలోకి వచ్?చన ఒక కేసులో.. మాజీ భాగస్వామి ఒకరు ఏఐ టూల్స్‌ను ఉపయోగించి ఒక మహిళ చిత్రంతో అసభ్యకరమైన ఇన్‌స్టాగామ్ ప్రొఫైల్‌ను సృష్టించాడు. ఈ విషయాన్ని గుర్తించేలోపే 1.4 మిలియన్ల ఫాలోవర్లను ఆ ప్రొఫైల్ సంపాదించింది. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న ఐదువేల కంటే ఎక్కువ ఫేస్--స్వాప్ టూల్స్, 1,000 వాయిస్--క్లోనింగ్ అప్లికేషన్స్ ద్వారా ఈ వేధింపులు ఒక పరిశ్రమలా విస్తరించాయి. సాధారణ మహిళలు కూడా సెలబ్రిటీలకు సమానంగా ప్రమాదంలో ఉన్నారు. డీప్‌ఫేక్‌లను అరికట్టుడం అనేది ఒక పెద్ద సవాలుగా మిగిలిపోయింది. జెనరేటివ్ ఏఐ టూల్స్ అందరికీ అందుబాటులో ఉండటం, దుర్?వినియోగం చేసే వారి సంఖ్య పెరుగుతుండటమే దీనికి కారణం. వీటిని గుర్తించే సాంకేతికతలు అందరికీ సమానంగా అందుబాటులో లేవు.

# పేద మహిళలకు క్లైమేట్ బీమా

### వడగాడ్పులు, భారీ వర్షాల్లోపేద మహిళలు పనులు కోల్పోతే బీమా చెల్లింపులు
### ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో 'పారామెట్రిక్ ఇన్సూరెన్స్' అమలు



అసంఘటిత రంగాల్లో ఉపాధి పొందే పేద మహిళలు ప్రకృతి వైపరీత్యాల వల్ల ఆదాయపరంగా, ఆరోగ్యపరంగా అభద్రతకు గురవుతున్నారు. తీవ్ర వడగాడ్పులు, భారీ వర్షాలు, తీవ్ర చలిగాలులు వీచే రోజుల్లో పనులకు వెళ్లలేకపోతే ఆదాయం ఉండదు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ పొట్ట తిప్పలకు పనులకు వెళ్లక తప్పని పరిస్థితుల్లో అనారోగ్యాల పాలవుతున్నారు. వీరికి ఆదాయ, ఆరోగ్య భద్రతను కల్పించడానికి కొన్ని రాష్ట్రాల్లో 'పారామెట్రిక్ క్లైమేట్ ఇన్సూరెన్స్'ను అమలు చేస్తున్నారు.

#### పారామెట్రిక్ క్లైమేట్ ఇన్సూరెన్స్ అంటే..

ఈ పని బీమా పాలసీ తీసుకున్న వారికి మాత్రం.. వేడి, చలి, వాన ఒక పరిమితికి మించితే చాలు వీరు పనికి వెళ్లకుండా ఇంటి పట్టునే భద్రంగా ఉంటూ బీమా పరిహారం పొందొచ్చు. వాతావరణం మామూలుగా ఉంటేనే పేద మహిళలకు రోజువారీ పనులు సజావుగా దొరుకుతాయి. వాతావారణంలో ఏ మాత్రం తేడా వచ్చినా వారికి పని ఉండదు. పట్ట ణ / గ్రామీణ ప్రాంతాల్లో భవన నిర్మాణ కార్మికులు, తోపుడు బండ్లు/ నెత్తిమీద బుట్టలు పెట్టుకొని సరుకులు అమ్ముకునే వారు, చిరు వ్యాపార సంస్థల్లో పనిచేసే వారు, చిన్నాచితకా కూలి పనులు, వ్యవసాయ మహిళా కార్మికులకు రెక్కాడితే గాని డొక్కాడదు. ప్రమాదకర వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ పని మానితే ఆదాయం పోతుందన్న బెంగతో పనులు కొనసాగిస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటూ ఉంటారు. ఇటువంటి వారికి ఆదాయ భరోసా ఇవ్వటానికి ప్రారంభమైనదే పారామెట్రిక్ క్లైమేట్ ఇన్సూరెన్స్.

#### అనేక రాష్ట్రాల్లో అమలు

పారామెట్రిక్ క్లైమేట్ ఇనరీ?స్యరెన్స్‌ను తొలుత అమలు చేసిన రాష్ట్రం నాగాలాండ్. కేరళలో పాల సహకార మార్కెటింగ్ సమాఖ్య 1,500 ఎంఎంకి మించి అధిక వర్షపాతం వల్ల పనిదినాలు కోల్పోయే వారికి బీమా అమలు చేస్తోంది. గుజరాత్‌లో ఈ బీమా పథకాన్ని నేషనల్ ఇనరీ?స్యరెన్స్ వైమో సేవ కోఆపరేటివ్ లిమిటెడ్ అనే సహకార బీమా సంస్థ అమలు చేస్తోంది. అహ్మదాబాద్, పరిసర జిల్లాల్లో 2023 ఏప్రిల్‌లో వైమో సేవ సంస్థ ఈ బీమాను తొలుత అమలు ప్రారంభించింది. 2024 నాటికి గుజరాత్, మహారాష్ట్ర, రాజస్తాన్ లలోని 22 జిల్లాలో 50 వేల మంది 18--70 ఏళ్ల మధ్య వయసు మహిళలకు ఈ బీమా కల్పించారు.

‘ వడగాడ్పుల బీమా ప్రీమియంగా ప్రతి మహిళ రూ.350 ప్రీమియం చెల్లించాలి. 43.2 డిగ్రీల సెల్సియస్‌కు మించి ఉష్ణోగ్రత ఎన్ని రోజులు పెరిగితే అన్ని రోజులకు ఒకరికి రోజుకు రూ.400 చొప్పున (అత్యధికంగా రూ. 3 వేలు) పరిహారంగా చెల్లిస్తున్నారు.

‘ 45.28 అంగుళాలకు మించి వర్షపాతం వల్ల పనులు కోల్పోయినా పరిహారం ఇచ్చే బీమాను కూడా అమలు చేస్తున్నారు. ప్రీమియం రూ.425. అత్యధికంగా రూ. 7 వేల వరకు పరిహారం చెల్లిస్తున్నారు.

‘ ఉష్ణోగ్రత, వర్షపాతం పెరుగుతున్న కొద్దీ పరిహారం తదనుగుణంగా పెరుగుతుంది.

#### పారామెట్రిక్ బీమా అవసరం ఏమిటి?

‘ 2023లో కనీవిని ఎరుగనంతగా ఉష్ణోగ్రతలు పెరిగిన విషయం గుర్తుంది కదా. దాదాపు వంద రోజుల పాటు ఒక మోస్తరు వడగాడ్పులు వీచాయి. ఆరుబయట పనులు, శారీరక శ్రమ ఎక్కువగా ఉండే పనులు చేయటం ప్రమాదకరంగా మారింది. 2024, 2025లలోనూ అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

‘ ఆ ఏడాది అతి ఉష్ణం వల్ల మన దేశం 18,100 కోట్ల పని గంటలు కోల్పోయింది. తద్వారా రూ. 13 లక్షల కోట్ల నష్టం వాటిల్లిందని లాన్సెట్ అంచనా వేసింది.

‘ మహిళలు ఎక్కువ క్లైమేట్ రిస్క్‌కు గురవుతుంటారు. గర్భస్రావాలు లేదా నెలలు నిండకుండానే ప్రసవించటం వంటి ఉపద్రవాలను ఎదుర్కొంటూ ఉంటారు.

‘ మన దేశంలో ఆదాయం కోసం పనిచేసే మహిళల్లో 92% మంది చిన్నా చితకా రోజువారీ పనులు చేసుకొని పొట్టపోసుకునేవారే.

‘ ప్రతికూల వాతావరణం వల్ల మహిళల సారథ్యంలోని కుటుంబాలు ఎక్కువగా ఆదాయాన్ని కోల్పోతున్నాయని ప్రపంచవ్యాప్త అధ్యయనాలు చెబుతున్నాయి. ఒక పరిమితికి మించి 1 డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రత పెరిగితే మహిళ సారథ్యంలోని కుటుంబానికి 34% ఆదాయం తగ్గిపోతోందని ఐరాస ఆహార--వ్యవసాయ సంస్థ(ఎఫ్ఏఓ--2024) అంచనా.

‘ ఎండాకాలంలో 97% మంది అసంఘటిత రంగ మహిళా కార్మికుల ఆదాయం తగ్గిపోతోంది. వేడి వల్ల పని సామర్థ్యం తగ్గిపోవటంతో 20--25% రోజువారీ ఆదాయం తగ్గిపోతోందని సర్వే నివేదికలు చెబుతున్నాయి.

# రస్ లఫాన్.. ఇండియాకు కీలకం



45 శాతం ద్రవరూప సహజవాయువు దిగుమతి ఇక్కడి నుంచే

ఖతర్ పాలకుల దార్శనికతకు ప్రత్యక్ష రూపమే రస్ లఫాన్ సహజవాయు క్షేత్రం. వేల కోట్ల రూపాయల పెట్టుబడితో అత్యంత అధునాతన సాంకేతికతతో సృష్టించిన అతిపెద్ద సహజవాయు ప్రాసెసింగ్ కర్మాగారంగా 'రస్ లఫాన్ ఇండ్రస్టియల్ సిటీ' ప్రఖ్యాతిగాంచింది. ఖతార్, ఇరాన్ మధ్యలోని పర్షియన్ గల్ఫ్ సముద్రగర్భంలో సహజవాయు నిక్షేపాలను కనుగొనేందుకు 1996లో రస్ లఫాన్ ఇండ్రస్టియల్ సిటీని నిర్మించారు. వీళ్ల ప్రయత్నాలు ఎట్టకేలకు ఫలించాయి. 1970 దశకంలో అపార సహజవాయు నిక్షేపాలను ఇక్కడి సముద్రగర్భంలో కనుగొన్నారు. ఇరాన్‌తో కలిసి గ్యాస్‌క్షేత్రాన్ని అభివృద్ధిచేసి ఖతర్ తన వాటాగా నార్త్ ఫీల్డ్‌ను తీసుకుంది. దీనినే నార్త్ డోమ్ అని కూడా పిలుస్తారు. ప్రపంచ 20 శాతం ద్రవరూప సహజవాయు అవసరాలను రస్ లఫాన్ క్షేత్రమే తీరుస్తోంది. తమ ఆ్యదీనంలోని 900 ట్రిలియన్ల ఘనపు చదరపు అడుగుల (టీసీఎస్ఎఫ్) మేర సహజవాయువును రస్ లఫాన్ కాంప్లెక్స్ ద్వారా ఖతార్ ప్రాసెస్ చేసి విదేశాలకు ఎగుమతి చేస్తోంది. ఇక్కడే భారీ నౌకలను నిలిపేందుకు వీలుగా ప్రపంచంలోనే అతిపెద్ద కృత్రిమ నౌకాశ్రయాన్ని నిర్మించారు. దీంతో సీఎన్‌జీ కంటైనర్ షిప్‌లు నేరుగా ప్రాసెసింగ్ ప్లాంట్ల దాకా వచ్చి సరుకు నింపుకుని పయనమవుతాయి. ఇక్కడి నుంచి డజన్లకొద్దీ దేశాలకు ఎల్ఎన్‌జీ ఎగుమతి అవుతోంది. ఖతర్‌కు కాసుల వర్షం కురిపిస్తున్న ఈ నేచురల్ గ్యాస్ ఫీల్డ్ ప్రత్యక్షంగా భారత ద్రవరూప సహజవాయువు అవసరాలను తీరుస్తోంది. దోహా నగరానికి 80 కిలోమీటర్ల దూరంలోని ఈ పారిశ్రామిక నగరమే భారత 45 శాతం లిక్విడ్ నేచురల్ గ్యాస్ అవసరాలను తీరుస్తోంది. ఖతర్ ఆర్థికవ్యవస్థ పునాదులను పెకలించేందుకు ఇరాన్ చేస్తున్న ప్రయత్నాలు పరోక్షంగా భారత్‌కు కొత్త కష్టాలు తెచ్చిపెడుతున్నాయి.

#### ఎరువులు, సీఎన్‌జీ, పీఎన్‌జీ అంతా ఇక్కడే..

భారత్‌లో దాదాపు 45 శాతం ఎరువుల తయారీ, కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్‌జీ), పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) అవసరాలు తీరాలంటే రస్ లఫాన్ క్షేత్రం నుంచి ద్రవరూప సహజవాయువు రావాల్సిందే. భారత్‌లో 34 శాతం ఎరువుల తయారీతోపాటు వాహనాల్లో సీఎన్‌జీకి, గృహావసరాలు తీర్చే పీఎన్‌జీకి రస్ లఫాన్ నుంచి దిగుమతి చేసుకునే ద్రవరూప సహజవాయవునే ఉపయోగిస్తున్నారు. పరిశ్రమల్లో పెట్రోరసాయనాల తయారీకి సైతం ఇదే ఎల్ఎన్‌జీ అవసరం. కొంతమేర భారత విద్యుత్ అవసరాలనూ ఇదే గ్యాస్ తీరుస్తోంది. అమెరికా, ఆఫ్రికా దేశాల నుంచి పోలిస్తే భారత్ రస్ లఫాన్ క్షేత్రం నుంచి ఎల్ఎన్‌జీ దిగుమతి చేసుకోవడమే అత్యంత చవకైన వ్యవహారం. అందుకే భారత్ దీనిపైనే అధికంగా ఆధారపడుతోంది.

## తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు పిఎంకె పార్టీతో పొత్తు పెట్టుకున్న శశికళ



చెన్నై : త్వరలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో పలు రాజకీయ పార్టీలు పొత్తులు పెట్టుకుని ఎన్నికల బరిలో నిలిచేందుకు సిద్ధమవుతున్నాయి. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత సన్నిహితురాలు శశికళ ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా పురచ్చి తలైవర్ మక్కల్ మున్నేట్ర కజగం (ఏఐపీటీఎంఎంకే)కూడా ఈ ఎన్నికల్లో బరిలోకి దిగనుంది. అయితే శశికళ ఈ ఎన్నికల సందర్భంగా పట్టాలి మక్కల్ కచ్చి (పిఎంకె)తో పొత్తు పెట్టుకోనుంది. దీనికోసం ఆమె శనివారం విల్లుపురం జిల్లా తైలపురంలోని పిఎంకె పార్టీ వ్యవస్థాపకుడై రామదాస్‌ని కలిశారు. ఎన్నికల పొత్తు గురించి, కూటమి ఏర్పాటు గురించి సుమారు రెండు గంటలపాటు ఆమె ఆయనతో చర్చించారు. ఎన్నికల పొత్తుకు తాము సిద్ధమని రామదాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ఈ పొత్తు ఇప్పటికే తమిళనాడులో బలమైన ప్రభావాన్ని చూపింది. పలువురు ప్రత్యర్థులను కలవరపరిచింది. మరిన్ని పార్టీలు మాతో చేరుతాయని భావిస్తున్నాం' అని అన్నారు. మొత్తం 234 నియోజకవర్గాల్లో అభ్యర్థులను నిలబెట్టాలని తమ కూటమి యోచిస్తున్నదని ఆయన వెల్లడించారు. కాగా శశికళ పార్టీలోనూ, రామదాస్ పార్టీలోనూ అంతర్గత కలహాలున్నాయి. ఈ నేపథ్యంలో ఇరు పార్టీలు పొత్తుకు సిద్ధపడి ఎన్నికల్లో పోటీ చేయడం విశేషం.

## ఓటు హక్కును లాక్కోనివ్వం : మమతా బెనర్జీ



కోల్‌కతా : బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్)ను చేపట్టింది. ఈ ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా ప్రజల ఓటు హక్కులను లాక్కోవడానికి బిజెపి నేతృత్వంలోని కేంద్రం ప్రయత్నిస్తోందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శనివారం ఆరోపించారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో మమతా బిజెపిపై తీవ్రంగా విరుచుకుపడింది. ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా ఓటు హక్కును అడ్డుకునే ప్రయత్నం చేస్తే.. దాన్ని అడ్డుకుంటామని మమతా అన్నారు. నేడు రంజాన్ పండుగ సందర్భంగా మమతా బెనర్జీ కోల్‌కతాలోని రెడ్‌రోడ్‌లో జరిగిన ఈద్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియ ఓటర్ల పేర్లను తొలగించడాని ఉపయోగపడింది. ఎస్ఐఆర్ ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసేందుకు జరుగుతన్న విస్తృత ప్రయత్నంలో భాగమని మమతా ఆరోపించారు. మోడీజీ ఓటుహక్కును లాక్కోవడానికి మేము అనుమతించము. ప్రజాస్వామ్యాన్ని, ప్రతి పౌరుడి హక్కుల్ని పరిరక్షించేందుకు మేము చివరి వరకు పోరాడతాము అని ఆమె అన్నారు. ఎన్నికలకు ముందు ముఖ్యంగా మైనారిటీలు అధికంగా ఉన్న ప్రాంతాల నుండి నిజమైన ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నం జరుగుతుందని టిఎంపి పదేపదే చెబుతోంది. రివిజన్, వెరిఫికేషన్ పేరుతో ఓటర్ల ఓటు హక్కును రద్దు చేసే ఏ చర్యనైనా తమ పార్టీ ప్రతిఘటిస్తుందని మమతా చెప్పారు. బెంగాల్‌ను లక్ష్యంగా చేసుకుని ప్రజలను విభజించడానికి ప్రయత్నిస్తున్నవారు నరకానికి పోవాలి అని బిజెపి నేతలనుద్దేశించి వ్యాఖ్యానించారు. బెంగాల్‌లో హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు అందరూ కలిసి జీవిస్తారు. ఈ సామాజిక బంధాన్ని విచ్ఛిన్నం చేయడానికి మేము ఎవరినీ అనుమతించము అని ఆమె చెప్పారు.

## బహ్రెయిన్ రాజుకు మోదీ ఫోన్..



న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో ఇంధన, పౌర మౌలిక సదుపాయాలపై జరుగుతున్న దాడులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. చమురు, గ్యాస్ ఉత్పత్తి, నిల్వ కేంద్రాలపై క్షిపణులు, డ్రోన్లు ప్రయోగించడం అర్థరహితం అని తేల్చిచెప్పారు. ఆయన శుక్రవారం బహ్రెయిన్ రాజు హమద్ బిన్ ఇసా అల్ ఖలీఫాతో ఫోన్‌లో మాట్లాడారు. పశ్చిమాసియా పరిణామాలపై ఇరువురూ చర్చించుకున్నారు. సముద్ర మార్గాల్లో నౌకల రాకపోకలకు అవాంతరాలు ఎదురవుతున్నాయని మోదీ ప్రస్తావించారు. షిప్పింగ్ మార్గాలకు తగిన భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నౌకాయానం స్వేచ్ఛగా కొనసాగేలా పశ్చిమాసియా దేశాలు చొరవ తీసుకోవాలని సూచించారు. నౌకల స్వేచ్ఛాయుత ప్రయాణానికి వీలుగా సముద్ర మార్గాలను తెరవాలన్నారు. బహ్రెయిన్ రాజుతో ఫలవంతమైన చర్చ జరిగిందంటూ మోదీ 'ఎక్స్'లో పోస్టుచేశారు. రంజాన్ పర్వదినం సందర్భంగా రాజుకు, బహ్రెయిన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశానని పేర్కొన్నారు. ఇంధన, పౌర మౌలిక వసతులపై దాడుల వల్ల ప్రపంచవ్యాప్తంగా ఆహారం, ఇంధనం, ఎరువులు భద్రతపై ప్రతికూల ప్రభావం పడుతుందని తేలి?చచెప్పారు. బహ్రెయిన్‌లోని భారతీయుల రక్షణకు తగిన చర్యలు చేపట్టినందుకు రాజు హమద్ బిన్ ఇసా అల్ ఖలీఫాకు మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇరాన్‌పై యొద్ధం మొదలైన తర్వాత బహ్రెయిన్ రాజుతో మోదీ ఫోన్‌లో మాట్లాడడం ఇది రెండోసారి. ఆయన సౌదీ అరేబియా, జోర్డాన్, యూఏఈ, ఫ్రాన్స్, మలేషియా, ఇజ్రాయెల్, ఇరాన్ తదితర దేశాల పాలకులతో ఇప్పటికే మాట్లాడారు.

## 'జీవన్‌రెడ్డి పునరాలోచన చేస్తారని అనుకుంటున్నా'

కరీంనగర్ : జీవన్‌రెడ్డి తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటారని అనుకుంటున్నానని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. కేంద్ర నాయకత్వం తీసుకున్న నిర్ణయాలతో జీవన్ రెడ్డి మనస్థాపం చెంది ఉండవచ్చని, ఆయన మంత్రి పదవి ఆశించడంలో తప్పు లేదన్నారు. ఈ మేరకు జీవన్‌రెడ్డి రాజీనామా చేస్తారని నిర్ణయంపై సాక్షీ టీవీతో శ్రీధర్‌బాబు మాట్లాడారు. జీవన్ రెడ్డికి భవిష్యత్ లో న్యాయం చేస్తామని మహేష్ కుమార్ గౌడ్, మీనాక్షి నటరాజన్ చెప్పారని, పార్టీ ఆదేశం మేరకే ఆయనతో చర్చలు జరిపామన్నారు. తప్పకుండా జీవన్‌రెడ్డి పునరాలోచన చేస్తారని అనుకుంటున్నానన్నారు. కాగా, జగిత్యాల రాజకీయం ఆసక్తికరంగా మారింది. కాంగ్రెస్ పార్టీకి మాజీ మంత్రి జీవన్ రెడ్డి రాజీనామా ముహూర్తం దాదాపు ఖరారైనట్టు తెలుస్తోంది. ఈనెల 25న అనుచరులతో కలిసి జీవన్ రెడ్డి రాజీనామా చేయనున్నట్టు సమాచారం. ఈ క్రమంలోనే జిల్లా కేంద్రంలోని బండారి గార్డెన్‌లో మూడు నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలతో సమావేశమైనట్టు తెలుస్తోంది. కార్యకర్తలు, నాయకులతో భేటీ అనంతరం మూకుమ్మడిగా పార్టీకి, పార్టీ పదవులకు రాజీనామా చేయనున్నట్టు తెలుస్తోంది. అనుచరులు, నాయకులతో చర్చించిన అనంతరం భవిష్యత్తు కార్యాచరణపై ప్రకటన వచ్చే అవకాశం ఉంది. రాజీనామా కోసం ఇప్పటికే ఫంక్షన్ హాల్ బుక్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు.. మాజీ మంత్రి జీవన్ రెడ్డి రాజీనామా ప్రకటన నేపథ్యంలో బుజ్జగింపుల పర్వం ప్రారంభమైంది. కరీంనగర్ మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, డీసీసీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం.. జగిత్యాలకు చేరుకున్నారు. జీవన్ రెడ్డితో మంత్రులు లక్ష్మణ్, శ్రీధర్ బాబు, మేడిపెల్లి సత్యం భేటీ అయ్యారు.

# మానవ హితమే 'ఈద్' అభిమతం



రమజాన్ నెల ముగిసిన తర్వాత ముస్లిం సమాజం అత్యంత ఆనందోత్సాహాలతో జరుపుకునే పర్వదినం ఈదుల్ ఫిత్ర్. ఏకధాటిగా నెలరోజులపాటు సాగిన ఆధ్యాత్మిక సాధన స్ఫూర్తితో, మానవీయ విలువలకు నూతన ఆరంభం. ఉపవాసం ద్వారా శరీరాన్ని మాత్రమే కాదు, తన ఆలోచనలను, ప్రవర్తనను కూడా శుద్ధి చేసుకున్న మనిషి ఆ అనుభూతిని సమాజంతో పంచుకునే రోజు ఈద్. అందుకే ఈ పండుగలో కనిపించే ఆనందం కేవలం ఉత్సవపు ఉల్లాసం కాదు; అది ఆధ్యాత్మికత, దానం, సహోదరత్వం, సామాజిక బాధ్యతల సమ్మేళనం. అందుకే ఈ నెలను ఆధ్యాత్మికంగా అత్యంత పవిత్రంగా భావిస్తారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపవాసం పాటించడం, రాత్రిళు ప్రత్యేక ప్రార్థనలు చేయడం, ఖుర్ ఆన్ పఠనం, దానం వంటి ఆచారాలు విశ్వాసుల జీవితంలో ఒక శుద్ధి ప్రక్రియలా మారుతాయి. ఉపవాసం ద్వారా ఆకలి, దాహం అనుభూతిని స్వచ్ఛందంగా స్వీకరించడం ద్వారా మనిషి తన కోరికలను నియంత్రించుకోవడం నేర్చుకుంటాడు. అదే సమయంలో పేదసాదల కష్టాలను అర్థం చేసుకునే సానుభూతి కూడా అతనిలో పెరుగుతుంది. ఈ పండుగలోని ముఖ్యమైన ఆచారాల్లో ఒకటి జకాతుల్ ఫిత్ర్ లేదా ఫిత్రా. ప్రతి ముస్లిం కుటుంబం తమ శక్తికి తగ్గట్టు పేదలకు దానం చేయడం సంప్రదాయం. దీని వెనుక ఉన్న భావం ఎంతో గొప్పది. సమాజంలో ఎవరూ ఆకలితో ఉండకూడదనే మానవీయ బాధ్యతను ఇది గుర్తు చేస్తుంది. పండుగ ఆనందం సమాజంలోని ప్రతి ఒక్కరికీ చేరాలనే భావన ఇస్లాం లోని సామాజిక న్యాయ భావనను ప్రతిబింబిస్తుంది. ఈద్ రోజూ ఉదయం మసీదులు, ఈద్ గాహ్‌లలో జరిగే ప్రత్యేక ప్రార్థనలు సమాజంలోని ఐక్యతను ప్రతిబింబిస్తాయి. వేలాదిమంది ఒకేస్థలంలో చేరి, ధనిక, పేద, పెద్ద, చిన్న అనే తేడాలు లేకుండా ఒకే వరుసలో నిలబడి ప్రార్థన చేయడం సమానత్వానికి ప్రతీక. ప్రార్థన అనంతరం ప్రజలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని 'ఈద్ ముబారక్' అని శుభాకాంక్షలు తెలుపుకోవడం పరస్పర ప్రేమను, క్షమాభావాన్ని వ్యక్తపరుస్తుంది. ఈదుల్ ఫిత్ర్ తాత్వికంగా కూడా ఒక గొప్ప సందేశాన్ని అందిస్తుంది. రమజాన్ నెలలో మనిషి తనలోని స్వార్థాన్ని తగ్గించి దయ, సహనం, నియంత్రణ వంటి విలువలను పెం?పొందించుకుంటాడు. ఈ విలువలు కేవలం ఒక నెలకు మాత్రమే పరిమితం కాకుండా జీవితాంతం కొనసాగాలని ఈద్ మనకు గుర్తు చేస్తుంది. నిజమైన ఈద్ అంటే కేవలం ఒక రోజు సంబరం కాదు; రమజాన్ ద్వారా ?పొందిన ఆధ్యాత్మిక మార్పును జీవితంలో నిలబెట్టుకోవడం. సామాజికంగా కూడా ఈ పండుగ గొప్ప ప్రాముఖ్యతను కలిగి ఉంది. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు ఒకచోట చేరి ఆనందాన్ని పంచుకోవడం ద్వారా బంధాలు మరింత బలపడతాయి. చాలా సందర్భాల్లో సంవత్సరాలుగా కొనసాగుతున్న అపార్థాలు, విభేదాలు కూడా ఈ సందర్భంలో పరిష్కారమవుతాయి. పరస్పరం క్షమించుకోవడం, మళ్లీ దగ్గరవడం ఈ పండుగకు ప్రత్యేకమైన లక్షణం. నిజమైన ఈద్ కొత్త బట్టలు ధరించడంలో కాదు; కొత్త మనసుతో జీవించడంలో ఉంది. ద్వేషం స్థానంలో ప్రేమను, స్వార్థం స్థానంలో దానాన్ని, విభేదాల స్థానంలో ఐక్యతను పెం?పొందించడమే ఈదుల్ ఫిత్ర్ అసలు ఆత్మ. ఈ ఆత్మను మన జీవితంలో నిలబెట్టగలిగితేనే ఈ పండుగ ఆధ్యాత్మిక, తాత్విక, సామాజిక సందేశం సార్థకమవుతుంది. ద


దైవం మనందరికీ ఈ పర్వదినం స్ఫూర్తిని అందిపుచ్చుకొనే అవకాశం అనుగ్రహించాలని కోరుకుందాం. రమజాన్ నెల మనిషికి ఒక ఆత్మపరిశీలన సమయం. తన జీవితంలోకి ఒకసారి తొంగిచూసుకుని, తన లోపాలను గుర్తించి, వాటిని సరిదిద్దుకునే ప్రయత్నం చేసే కాలం. ఈద్ ఆ ప్రయాణానికి ఒక ఆనందకర ముగింపు. అదే సమయంలో ఒక కొత్త సంకల్పానికి ఆరంభం కూడా. ఈదుల్ ఫిత్ర్ పండుగ కేవలం ముస్లిం సమాజానికి మాత్రమే చెందిన పండుగ కాదు; అది మానవత్వానికి సంబంధించిన పండుగ. ఉపవాసం ద్వారా నేర్చుకున్న నియంత్రణ, దానం ద్వారా పెరిగిన దయాగుణం, ప్రార్థన ద్వారా ?పొందిన ఆధ్యాత్మిక బలం -- ఇవన్నీ కలిసి సమాజంలో ప్రేమ, న్యాయం, సామరస్యం స్థాపించడానికి మార్గం చూపుతాయి. అందుకే ఈ పండుగ మనకిచ్చే అసలు సందేశం ఎంతో సరళం, కానీ చాలా గొప్పది.

# వేడి.. ఒత్తి'ఢీ'!

**'జీవనయోగ్యత'ను హరిస్తున్న అధిక వేడి**
**ఆరుబయట సురక్షితంగా రోజువారీ పనులను చేసుకునే సౌలభ్యం తగ్గిపోతోంది**
**ప్రపంచ దేశాలతో పోల్చితే భారతీయులకే అత్యధిక నష్టం**
**గత 75 ఏళ్లలో భారతీయ వృద్ధులు లక్ష కోట్ల గంటలు,యువత 10 వేల కోట్ల గంటలపాటు వేడి బాధలు పడ్డారు**
**అమెరికా పరిశోధకుల తాజా అధ్యయనంలో వెల్లడి**

హైదరాబాద్: ఆరుబయట శరీరాన్ని ఒక మోస్తరుగా కదిలించే చిన్నా చితకా పనులు చెయ్యడం, నడక వంటి వ్యాపకాలు ఆరోగ్యదాయకమని అందరికీ తెలిసిందే. ఈ జీవనయోగ్యతకు అధిక వేడి విఘాతం కలిగిస్తోంది. ఎంత సమయం మేరకు ఇలా హరించుకుపోతోందో అమెరికా పరిశోధకులు తాజాగా లెక్కగట్టారు. వృద్ధులే కాకుండా యువత కూడా బోల్డన్ని 'జీవనయోగ్యమైన గంటల'సమయాన్ని కోల్పోతున్నారో శాస్త్రీయంగా పరిశోధించారు. మిగతా దేశాల్లో కన్నా మన దేశంలోనే జీవనయోగ్యత తగ్గిపోతోందంటున్నారు. భూమి వేడెక్కుతున్న కొద్దీ, తీవ్రమైన వేడి మానవ ఆరోగ్యానికి, ముఖ్యంగా వృద్ధులకు, పేద ప్రజలకు తీవ్రమైన ముప్పుగా మారుతోంది. ప్రపంచవ్యాప్తంగా తీవ్రమవుతున్న వేడితో జీవన సౌలభ్యం తగ్గిపోతోంది. మానవుల పనుల వల్ల పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ప్రజల జీవనానందాన్ని హరిస్తున్నాయి. అమెరికా నిపుణుల తాజా అధ్యయనంలో ఆశ్చర్యకరమైన గణాంకాలు వెలుగులోకి వచ్చాయి. డాక్టర్ ల్యూక్ అలెగ్జాండర్ పార్సన్స్ నేతృత్వంలో పలు అమెరికా విశ్వవిద్యాలయాల పరిశోధకులు ఈ అధ్యయనం చేశారు.

'ఎన్విరాన్‌మెంటల్ రీసెర్చ్:హెల్త్ జర్నల్'లో ఇటీవల ఈ అధ్యయన నివేదిక ప్రచురితమైంది. నడవడం లేదా రోజువారీ తేలికపాటి ఇంటి పనులను సురక్షితంగా చేసుకునే సామర్థ్యాన్ని వేడి ఎలా ప్రభావితం చేస్తున్నదో అర్థం చేసుకోవడానికి ఈ అధ్యయనం చేశారు. ప్రపంచవ్యాప్తంగా గంటల వారీ ఉష్ణోగ్రత, తేమకు సంబంధించిన డేటాను (1950--2024) విశ్లేషించారు. ఆరోగ్యవంతులైన యువకులు (18--40 సంవత్సరాలు),



వృద్ధుల(65 ఏళ్లు పైబడినవారు) పై దృష్టి కేంద్రీకరించారు.

### 'జీవనయోగ్యత'అంటే?

ప్రజలు వేడి వలన శరీర ఉష్ణోగ్రత ప్రమాదకరంగా పెరగకుండా.. తేలికపాటి నుంచి ఒక మోస్తరు శారీరక శ్రమను కలిగించే రోజువారీ (కూర్చోవడం, నడవడం, తేలికపాటి ఇంటిపనులు) పనులను సురుక్షితంగా, సౌకర్యవంతంగా చెయ్యగలిగే సానుకూల వాతావరణ పరిస్థితులను 'జీవనయోగ్యమైన'(లివబుల్) కాలంగా చెప్పుకోముచ్చు. అయితే, పెరుగుతున్న ఉష్ణోగ్రతల వల్ల ఈ సౌలభ్యం తగ్గిపోతోంది. అనుదినం విలువైన 'జీవనయోగ్యమైన సమయం'అంతకంతకూ తగ్గిపోతోంది. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లోనూ నానాటికీ ఇది కుంచించుకోపోతోందని అధ్యయనంలో వెల్లడైంది.

### ఉద్గారాలు తగ్గించాల్సిందే..

జనసాంద్రత ఎక్కువగా ఉండే దేశాల్లో, ముఖ్యంగా మన దేశంలో, ప్రజలకు వేడి బాధలు ఎక్కువని కూడా ఈ అధ్యయనం తేల్చింది. భారతీయ యువత 10 వేల కోట్ల గంటలు, వృద్ధులు లక్ష కోట్ల గంటలకు పైగా హాయిగా గడిపే 'జీవనయోగ్యమైన'సమయాన్ని కోల్పోయారని చెబుతోంది. వేడి ఒత్తిడిని తట్టుకోవటంలో వృద్ధులకు తక్కువ సామర్థ్యం ఉంటుంది కాబట్టి వీరికి ఎక్కువ గంటలు అసౌకర్యం కలుగుతోందని గుర్తించారు. కర్బన ఉద్గారాలను తగ్గించడానికి, వేడిని తట్టుకోవటానికి మరింత గట్టి చర్యలు తీసుకోకపోతే, ఈ ముప్పు మరింతగా పెరుగుతూనే ఉంటుందని ఈ అధ్యయనం హెచ్చరిస్తోంది.

### వృద్ధుల్లో 78%,యువతలో 35% బాధితులు


గత 75 సంవత్సరాలుగా వేడి ప్రాంతాలలో ప్రజలు సురక్షితంగా, సౌకర్యవంతంగా ఆరుబయట గడపగలిగే గంటల సంఖ్య తగ్గిపోయిందని, తద్వారా జీవనయోగ్యత కూడా తగ్గిందని ఈ అధ్యయనంలో వెల్లడైంది. ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో, ముఖ్యంగా ఉష్ణమండల ప్రాంతాల్లో, అల్పాదాయ ప్రాంతాల్లో ప్రజలు చాలా వేడి సమయాన్ని అనుభవిస్తున్నారు. ప్రతి సంవత్సరం వందల నుంచి వేల గంటలను వేడి వాతావరణంలో గడుపుతున్నారు. వృద్ధులు ముఖ్యంగా ప్రమాదంలో ఉన్నారు. కొన్ని నివాస ప్రాంతాల్లో సంవత్సరానికి 3,000 గంటల వరకు సురక్షితం కాని స్థాయిలో వేడి ఒత్తిడిని అనుభవిస్తున్నారు. కలిగిన కుటుంబాల్లోని వృద్ధులు నీడ పట్టున లేదా ఏసీ గదుల్లో గడుపుతుంటే.. పేద వృద్ధులు బయట పనులు ఎక్కువ సేపు చెయ్యలేక తక్కువ సంపాదనతోనే సరిపెట్టుకోవాల్సి వస్తోంది.

### వృద్ధులకే ఎక్కువ ఇబ్బంది

వృద్ధులకు వేడి వలన కలిగే ఇబ్బంది యువతతో పోల్చితే చాలా రెట్లు ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం ఏటా సగటున 900 గంటల పాటు వీరు వేడి వల్ల తీవ్ర అసౌకర్యంగా జీవిస్తున్నారు. 1950లలో ఇది సంవత్సరానికి 600 గంటలే. దీని అర్థం ఏమంటే, సంవత్సరంలో సుమారు 10 శాతం కాలం పాటు, తీవ్రమైన వేడి కారణంగా వృద్ధులు ఆరుబయట తేలికపాటి పనులు చేయటం కూడా సురక్షితం కాదు. ఆ మేరకు వారు ఇతరులపై ఆధారపడాల్సిన అవసరం పెరుగుతుంది. ఒకే రకమైన పరిసర ఉష్ణోగ్రత, తేమ ఉన్నప్పటికీ యుక్తవయస్న?కల శరీరాలు చెమటను విడుదల చేయడం ద్వారా తమ శరీర ఉష్ణోగ్రతను నియంత్రించుకోవడం లేదా చల్లబరచుకోవడం జరుగుతుంది. అయితే, వృద్ధుల శరీరాలు ఈ పనిని అంత సమర్థవంతంగా చేయలేవని పరిశోధకులు వివరించారు.

# బెంగాల్ 'సర్' తేలేదెప్పుడు?

నిరుడంతా బిహార్‌లో కలకలం సృష్టించి, బెంగాల్‌లో అంతకుమించిన వివాదాలతో గత నెల 28న ముగిసిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) ప్రక్రియలో మొత్తానికి 8.09 శాతం మంది ఓటర్లు... అంటే 60.06 లక్షల మంది జాబితాల నుంచి కనుమరుగై, నికరంగా 7.04 కోట్ల మంది అసలైన ఓటర్లుగా తేలారని ఎన్నికల సంఘం(ఈసీ) చెబుతోంది. జాబితాలో లేనివారు న్యాయనిర్ణయ పరిధి(అజ్యుడికేషన్)లో ఉన్నట్టు లెక్క. ఇలాంటి వారి వినతులను పరిష్కరించటానికి హైకోర్టు మాజీ న్యాయమూర్తులతో అప్పిలేట్ ట్రిబ్యునళ్లు ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు కలకత్తా హైకోర్టు చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్‌ను మంగళవారం కోరింది. ఈ ప్రక్రియ ముగిశాకే బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలుంటాయా... ముందే పూర్తవుతాయా అన్నది చెప్పేవారు లేరు. సాక్షాత్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమారే ఆ విషయంలో స్పష్టత ఇవ్వటానికి నిరాకరించారు. చాలా అంశాల్లో ఇలా మౌనంగా ఉండిపోవటం ఆయనకు అలవాటే కనుక అందులో ఆశ్చర్యమేమీ లేదు. మన దేశంలో మంచికో చెడుకో అట్టడుగు ప్రజానీకంలో దృఢమైన విశ్వాసం ఒక టుంటుంది. ఓటు హక్కు లేకపోతే మనిషి బతికున్నా చనిపోయినవాళ్లతో సమానమని వారు నమ్ముతారు. నిజానికి అంత నమ్మకం ఉండబట్టే... పార్టీలు దొంగ హామీలిచ్చి నెగ్గుతూ, అటుపై అధికారం వెలగబెడుతూ వంచిస్తున్నా మరో దఫా ఎన్నికల్లో ఓటేయటానికి ఎంతో నిబద్ధతతో క్యూలో నిలబడతారు. సామాన్యుల్లో ఉన్న ఈ అచంచల విశ్వా సమే మన ప్రజాస్వామ్యాన్ని ఈ మాత్రంగానైనా నిలబెడుతోంది. బిహార్‌లో 'సర్' ప్రక్రియకు వ్యతిరేకంగా న్యాయస్థానాల్లోనే ప్రధాన పోరాటం సాగింది. బెంగాల్ పరిస్థితి భిన్నం. అక్కడున్నది మమతా బెనర్జీ నాయకత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం కనుక నిరసనలు, ఇతరత్రా ఉద్యమాలు జోరుగానే కొనసాగాయి. అలాగని న్యాయస్థానా లను విస్మరించలేదు. స్వయానా మమత సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు ఎంతో ఊరటనిచ్చేవి. ఎందుకంటే ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతైనవారు గోడు చెప్పుకోవటానికి హైకోర్టు పర్యవేక్షణలో అప్పిలేట్ ట్రిబ్యునళ్లు ఏర్పడతాయి. నిర్ణయాధికారం అధికారులకే అప్పగిస్తే ఇష్టానుసారం చేస్తారన్న భయం ఉండేది. కానీ ట్రిబ్యునళ్లు ఈ సమస్య లేకుండా చేశాయి. నిజానికి ఈ వివాదానికి మూలం ఈసీ తీరులో ఉంది.




ఫలానా ప్రాంతంలో ఓటరుగా నమోదైన వ్యక్తి ఇక్కడ ఉండటం లేదనో, దొంగ ఓటరనో ఫిర్యాదు చేయడానికి 'ఫామ్--7' వెసులుబాటు ఉంది. అయితే అలా ఫిర్యాదు చేసినవారి వివరాలు చాలా సందర్భాల్లో సక్రమంగా లేవు. ఎదుటి పార్టీకి పట్టున్న ప్రాంతాల్లోని ఓటర్లు నకిలీలని వచ్చిన ఫిర్యాదులు కోకొల్లలు. దాదాపు అన్ని పార్టీలూ ఈ పనిచేశాయి. వాటి ఆధారంగా ఓటర్లకు నోటీసులీయటం, పత్రాలు తీసుకురావాలని ఆదేశించటం, తీరా నిబంధనల ప్రకారం 2002 రికార్డులతో లింక్ లేని (అన్‌మ్యాప్డ్) సంగతి బయటపడటం, పేర్లలో అక్షరక్రమం కొంచెం తేడావచ్చినా అనర్హులుగా జమవేయటం సాధారణ ఓటర్లకు తలనొప్పిగా మారింది. చిత్రమేమంటే ఒక బీజేపీ నాయకురాలి పేరుమీద దాఖలైన ఫిర్యాదుల సంగతి అధికారులు చెబితేగానీ ఆమెకు తెలియలేదు. దొంగ ఫిర్యాదులపైనా, వాటి ఆధారంగా నిర్ణయం తీసుకున్న వారి పైనా వెనువెంటనే చర్యలుంటే

ఈ అరాచకం ఆగేది. కానీ దానికి సమయం పడుతుంది. బంగ్లాదేశ్‌కు పొరుగున ఉండటం బెంగాల్ ముస్లింలకు తలనొప్పిగా మారింది. ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగినవారు కూడా అక్రమ వలసదారులన్న ఫిర్యాదులతో అందు కవసరమైన పత్రాలు సేకరించలేక, పత్రాలున్నా పరిశీలనలో పేర్లలో కనబడిన స్వల్ప తేడా వల్ల జాబితాల నుంచి గల్లంతైనవారు అనేకులు. ఇలాంటి సమస్యలుంటాయని ఎన్నికల సంఘం ముందే అంచనా వేసి, తరుణోపాయం సూచిస్తే ప్రజలు న్యాయ స్థానాలకెక్కే అవసరం ఉండకపోయేది. కానీ ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు పూర్తయి రెండేళ్లు కావస్తున్నా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదులపై ఇంతవరకూ ఉలుకూ పలుకూ లేకుండా మిగిలిపోయిన ఎన్నికల సంఘం ఇంతకన్నా మెరుగ్గా ఎలా ఉంటుంది? నిజమైన ఓటర్లకు సత్వరన్యాయం లభించాలని కోరుకోవటం మినహా ఎవరూ చేయగలిగింది లేదు.

# ఏఐ.. 2025..ఉమెన్ రైజింగ్

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో భారతీయ మహిళలకు సంబంధించి 2025 కీలక సంవత్సరంగా నిలిచింది. జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌డబ్ల్యూసీ) యశోద ఏఐ అభియాన్ కార్యక్రమం వల్ల క్షేత్రస్థాయిలో ఏఐ కోర్సులు చదివే మహిళల సంఖ్య బాగా పెరిగింది. టెక్నాలజీలో మహిళలకు సంబంధించిన ట్రెండ్‌లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) కోర్సులు కీలకంగా మారాయి. మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కోర్సులలో మహిళల పెరుగుదల నాలుగు రెట్లు పెరిగింది. ఈ సంవత్సరం ప్రారంభమైన జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌డబ్ల్యూసీ) యశోద ఏఐ అభియాన్‌లాంటి ప్రభుత్వ కార్యక్రమాలు, ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్, రైజింగ్ 2025 సమ్మిట్‌లాంటి సదస్సుల ప్రభావం వల్ల ఏఐ కోర్సులు చేసే మహిళల సంఖ్య పెరుగుతోంది. మరోవైపు మహిళల నేతృత్వంలోని ఏఐ స్టార్టప్‌ల సంఖ్య పెరగడం శుభసూచకం.

### డీప్-టెక్ డొమైన్‌లలో...

2024తో పోల్చితే 2025లో ఏఐ/ఎంఎల్ మాస్టర్ ప్రోగ్రామ్స్‌లో మహిళల సంఖ్య 20 శాతం పెరిగింది. 'ఏఐ, ఎంఎల్‌లలో మాస్టర్స్ చదువుతున్న ప్రతి ఐదుగురు విద్యార్థులలో ఒకరు మహిళ. సంవత్సరం క్రితం వరకు ఇరవైమందిలో ఒకరు ఉండేవారు' అని తెలియజేసింది యూజీసీకి సంబంధించిన 'కాలేజి విద్య' ప్లాట్‌ఫామ్ రిపోర్ట్. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ప్రాంప్ట్ ఇంజినీరింగ్, సైబర్ సెక్యురిటీ, రోబోటిక్స్, డాటా సైన్స్‌లాంటి డీప్%-%టెక్ డొమైన్‌లలో మహిళల ప్రాతినిధ్యం పెరిగిందని రిపోర్ట్ తెలియజేసింది. ఈ సంవత్సరం ఏఐ ప్రోగ్రామ్‌లకు సంబంధించి మహిళల ఆసక్తి గణనీయంగా పెరిగిందని, ఎంసిఏ సైబర్ సెక్యూరిటీ ఎన్‌రోల్‌మెంట్స్‌లో మహిళలు 25 శాతం, జనరేటివ్ ఏఐలో డాక్టోరల్ క్యాండిడేట్స్ 15 శాతం మంది ఉన్నారని నివేదిక వెల్లడించింది.

మార్పు మంచిదే కదా!

'మనలో వచ్చిన మార్పుకు ఈ అభివృద్ధి రేటు అద్దం పడుతుంది. ఫ్లెక్సిబుల్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్, ఇండస్ట్రీ రోల్ మోడల్స్ విజయగాథలు తెలుసుకునే అవకాశం ఈ పెరుగుదలకు కారణం. భారతదేశ సాంకేతిక భవిష్యత్తుకు సంబంధించి మహిళలు కీలకపాత్ర పోషించబోతున్నారని ఈ మార్పును చెబుతుంది' అంటున్నారు 'కాలేజి విద్య' చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రోహిత్ గుప్తా. పెద్ద పెద్ద నగరాలలో మాత్రమే కాదు ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి పట్టణాలలో కూడా మహిళలు ఏఐ కోర్సులపై అమిత ఆసక్తి చూపిస్తున్నారు. సైబర్ భద్రతా నైపుణ్యాలపై మహిళలు దృష్టి సారించేలా యశోద ఏఐ అభియాన్ కార్యక్రమాలు చేపట్టింది.

### స్టాన్‌ఫోర్డ్ ఏఐ ఇండెక్స్ 2025


స్టాన్‌ఫోర్డ్ ఏఐ ఇండెక్స్ 2025 ప్రకారం ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఏఐ నైపుణ్యం కలిగిన వారిలో భారతీయ మహిళలు ఉన్నారు.'ఎనాలటిక్స్' ఇండియా మ్యాగజైన్ సమ్మిట్ ఏఐలో మహిళల భాగస్వామ్యంపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించింది. మొత్తంమీద, ఏఐకి సంబంధించి 2025 సంవత్సరం మహిళలకు కీలకమైన సంవత్సరం నిలుస్తుంది.

### యశోద ఏఐ అంటే?

డిజిటల్ రంగంలో లింగ అంతరాన్ని తగ్గించడానికి ఈ సంవత్సరం మే 22న యశోద ఏఐ అభియాన్ ముందుకు వచ్చింది.

యువర్ ఏఐ సాక్షి ఫర్ షేపింగ్ హారిజన్స్ విత్ డిజిటల్ అవేర్‌నెస్‌కు సంక్షిప్తరూపం... యశోద ఏఐ.

ఎన్‌సీడబ్ల్యూ, ఫ్యూచర్ షిఫ్ట్ ల్యాబ్స్ (ఎఫ్‌ఎస్ఎల్) సహకారంతో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ ప్రచార కార్యక్రమం బరేలీలోని మహాత్మా జ్యోతిబా పూలే రోహిల్‌ఖండ్ విశ్వవిద్యాలయంలో ప్రారంభమైంది. 'భారతదేశం అంతటా ఒక కోటిమంది మహిళలకు డిజిటల్ నైపుణ్యం' అనే దీర్ఘకాలిక లక్ష్యంతో ప్రయాణం మొదలు పెట్టింది యశోద ఏఐ అభియాన్. మొదటి దశలో రెండు లక్షల మందికి పైగా మహిళలకు శిక్షణ ఇవ్వడాన్ని లక్ష్యంగా నిర్ణయించుకుంది. మొబైల్ యాప్, శిక్షణ కార్యక్రమాల ద్వారా మహిళలకు ఏఐ సాధనాలు, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ అక్షరాస్యతలో ఆచరణాత్మక జ్ఞానాన్ని అందిస్తోంది. ఏఐ సాంకేతికతను సులభతరం చేయడానికి స్థానిక భాషలలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తోంది.



### మహిళలకు ఏఐ, సైబర్ సెక్యూరిటీ ఎందుకు కీలకం?

హ్యాకింగ్, ఆన్‌లైన్ వేధింపులలాంటి సైబర్ నేరాల నుంచి తమను తాము రక్షించుకోవడానికి, ఏఐ రంగంలో అద్భుతమైన ఉద్యోగాలు సాధించడానికి, సాధికారతకు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను సురక్షితంగా నావిగేట్ చేయడానికి, కొత్త అవకాశాలను అన్వేషించడానికి, లింగ వివక్ష లేకుండా ఉండడానికి మహిళలకు ఏఐ, సైబర్ సెక్యూరిటీ ముఖ్యం అని యూఎన్ నివేదిక తెలియచేసింది. కాలేజీ స్టూడెంట్. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ (ఎస్‌హెచ్‌జీ), ఆశావర్కర్, టీచర్, పంచాయతీ వార్డు మెంబర్ ఇలా ఎవరైనా కావచ్చు... యశోద ఏఐ అభియాన్‌లో చేరవచ్చు.

'ఇది కేవలం శిక్షణా కార్యక్రమం మాత్రమే కాదు. ఏఐ, సైబర్ సెక్యూరిటీకి సంబంధించి మహిళా సాధికారతను ఉన్నతస్థాయిలో తీసుకువెళ్లే ఉద్యమం' అనే ప్రశంసలు అందుకుంటోంది యశోద ఏఐ అభియాన్.

### ఏఐ బై హర్...గ్లోబల్ ఇంపాక్ట్ చాలెంజ్

గ్లోబ్ ఇంపాక్ట్ ఛాలెంజెస్...'ఏఐ బై హర్' 'ఏఐ ఫర్ ఆల్' 'యువ్ ఏఐ'ల కోసం భారత ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)కి సంబంధించి నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి మహిళా సాంకేతిక నిపుణులను ఆహ్వానిస్తుంది. మహిళల నేతృత్వంలో ఏఐ ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందించడానికి, వ్యవసాయం. సైబర్‌సెక్యూరిటీ, విద్య, డిజిటల్ వెల్‌బీయింగ్, ఆరోగ్యసంరక్షణ, ఎనర్జీ అండ్ క్లైమేట్ రంగాలలో, ఏఐకి సంబంధించి నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, నీతి ఆయోగ్, ఇతర సంస్థల భాగస్వామ్యంతో గ్లోబల్ ఇంపాక్ట్ చాలెంజ్ 'ఏఐ బై హర్'కు శ్రీకారం చుట్టారు. 'ఏఐ-ఫర్-గుడ్ అప్లికేషన్స్' లక్ష్యంతో ఫిబ్రవరి 2026లో న్యూ ఢిల్లీలో ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సదస్సు జరగనుంది.

### ఎన్ని స్టార్టప్‌లో!

ఈ సంవత్సరం మహిళల నేతృత్వంలోని స్టార్టప్‌ల సంఖ్యలో పెరుగుదల కనిపించింది. ట్రాక్షన్ డేటా ప్రకారం...అక్టోబర్ 2025 నాటికి దేశవ్యాప్తంగా మహిళల నేతృత్వంలో 7,000 కంటే ఎక్కువ స్టార్టప్‌లు పనిచేస్తున్నాయి. ఫండింగ్‌కు సంబంధించి వీటికి మంచి స్పందన వచ్చింది. మహిళల నేతృత్వంలోని ఏఐ వెంచర్‌లలో కొన్ని... డా.గీతా మంజునాథ్-నిరామయి హెల్త్ ఎనాలిటిక్స్, అశ్విని అశోకన్-మ్యాడ్ స్ట్రీట్ డెన్, చంద్రాలిక హజారిక-బిగ్ థింక్స్, ప్రాంజలీ అవస్థీ-డెల్వ్.ఏఐ, కృష్ణప్రియ ఆకెళ్ల-స్టార్‌బజ్.ఏఐ, నిధి-నెమా ఏఐ, రిత్వికా చౌదురి-అన్‌స్క్రిప్ట్.ఏఐ, లైనా ఇమ్మాన్యుయేల్, రింజిమ్ అగర్వాల్-బ్రెయిన్‌సైట్.ఏఐ.

# వేసవిలో కోకుమ్ జ్యూస్ లేదా ఉసిరి కాయ జ్యూస్.. రెండింటిలో దేన్ని తీసుకుంటే ఎక్కువ ఫలితం ఉంటుంది..?

వేసవి వేడి ఎక్కువగా పెరుగుతున్న సమయంలో ప్రజలు శరీరాన్ని చల్లగా ఉంచుకోవడానికి అనేక రకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. ముఖ్యంగా శరీరాన్ని చల్లబరిచే పానీయాలను ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. వేసవిలో బయట మార్కెట్ లో లభించే శీతల పానీయాలకు బదులుగా సంప్రదాయ జ్యూస్ లను తీసుకోవడం మంచిది. వేసవిలో తీసుకోదగిన సహజ పానీయాల్లో కోకుమ్ జ్యూస్, ఉసిరి జ్యూస్ లు ముందు వరుసలో ఉంటాయని చెప్పవచ్చు. ప్రజలు కూడా వేసవిలో కోకుమ్ జ్యూస్, ఆమ్లా జ్యూస్ వంటి పానీయాలను ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. ఈ సంప్రదాయ సూపర్‌ఫుడ్స్‌తో తయారయ్యే ఈ జ్యూసులు శరీరానికి లోపల నుంచి చల్లదనం కలిగించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. కోకుమ్ పండ్లు, మొత్తం ఉసిరి కాయలు పోషకాలను అధికంగా కలిగి ఉంటాయి.

### తాజా జ్యూస్‌లను తీసుకోవడం శ్రేయస్కరం..

అయితే ప్రస్తుతం మార్కెట్లో సిరప్స్, పౌడర్ రూపంలో లభిస్తున్న జ్యూసులతో పోలిస్తే తాజా కోల్డ్-ప్రెస్డ్ జ్యూస్ లను తీసుకోవడం ఎక్కువ ప్రయోజనకరమని వైద్యులు చెబుతున్నారు. రెడీమేడ్ జ్యూసుల్లో కృత్రిమ రంగులు, రుచులు, రసాయనాలు ఉండే అవకాశం ఉంది. ఇవి ఆరోగ్య ప్రయోజనాలను తగ్గించవచ్చని కనుక తాజా జ్యూస్ లనే తీసుకునే ప్రయత్నం చేయాలని చెబుతున్నారు. అసలు వేసవిలో జ్యూస్ లను ఎందుకు తీసుకోవాలి.. కోకుమ్, ఉసిరి జ్యూస్ లలో ఏది శరీరానికి మేలు చేస్తుంది.. వంటి విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. వేసవిలో జీర్ణవ్యవస్థ నెమ్మదిస్తుంది. అందుకే ఆహారాన్ని తక్కువగా తీసుకుంటారు. ఈ సమయంలో కోకుమ్ లేదా ఆమ్లా జ్యూస్ వంటి పానీయాలను తీసుకోవడం వల్ల శరీరానికి నీరు అందుతుంది. అవసరమైన పోషకాలు లభిస్తాయి. శరీరం లోపల నుంచి చల్లగా ఉంటుంది.

### కోకుమ్ జ్యూస్‌తో కలిగే లాభాలు..



ఇక కోకుమ్ జ్యూస్ ను కోకుమ్ పండుతో తయారు చేస్తారు. దీనిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అలాగే దీనిలో ఆంథోసైనిన్లు వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇందులో గార్సినాల్ కూడా ఉంటుంది. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను, శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. అలాగే దీనిలో హైడ్రాక్సీసిట్రిక్ యాసిడ్ వంటి ఆమ్లాలు కూడా ఉంటాయి. ఇవి జీర్ణశక్తిని మెరుగుపరచడంలో దోహదపడతాయి. అలాగే కొద్ది మొత్తంలో కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు కూడా ఇందులో ఉంటాయి. కోకుమ్ జ్యూస్ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. వేసవిలో వచ్చే అలసటను తగ్గిస్తుంది.



### ఉసిరికాయ జ్యూస్ అయితే..

ఉసిరి జ్యూస్ కూడా పోషకాలను కలిగి ఉంటుంది. మార్కెట్లో లభించే ప్యాక్ జ్యూసుల్లో ఆమ్లా శాతం తక్కువగా ఉండే అవకాశం ఉంది. కాబట్టి లేబుల్ చూసి తీసుకోవడం మంచిది. తాజా ఆమ్లా జ్యూస్‌లో విటమిన్ సి 600-700 ఎమ్జ వరకు ఉంటుంది. అలాగే పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్స్ బలమైన యాంటీ ఆక్సిడెంట్ చర్యను అందిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షిస్తాయి. ఇందులో కాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్, పొటాషియం వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. ఈ జ్యూస్ లో ఉండే అమినో యాసిడ్లు శరీర జీవక్రియకు మద్దతును ఇస్తాయి. ఉసిరి జ్యూస్ లో ఉండే ఫైబర్ జీర్ణక్రియకు మద్దతును ఇస్తుంది. ఇందులో క్యాలరీలు తక్కువగా ఉంటాయి కనుక రోజూ తీసుకోవడానికి అనుకూలంగా ఉంటుంది. ఉసిరి జ్యూస్ రోగనిరోధక శక్తిని పెంచి, శరీరానికి శక్తినిస్తుంది.

### దేన్ని తీసుకోవాలి..

కోకుమ్ జ్యూస్, ఉసిరి జ్యూస్ రెండూ కూడా ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కోకుమ్ జ్యూస్ శరీరాన్ని బాగా చల్లబరుస్తుంది. వేసవిలో వచ్చే జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. జీరా, ఉప్పు కలిపి ఈ జ్యూస్ ను తీసుకోవడం ఇంకా ప్రయోజనకరంగా ఉంటుంది. అదే విధంగా ఆమ్లా జ్యూస్ శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయపడుతుంది. మెటబాలిజాన్ని మెరుగుపరుస్తుంది. రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. కోకుమ్ జ్యూస్ శరీరాన్ని చల్లగా ఉంచడంలో కొంచెం ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. ఆమ్లా జ్యూస్ మొత్తం ఆరోగ్యానికి ఎక్కువ ప్రయోజనాలను అందిస్తుంది. ఈ రెండు జ్యూసులు కూడా ఆరోగ్యానికి మంచివే. ఏ జ్యూస్ తీసుకోవాలన్నది సొంత నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు.

# పచ్చి ఉల్లిపాయలను రోజూ ఆహారంలో భాగంగా తింటే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే..!



భారతీయుల వంటగదుల్లో సర్వ సాధారణంగా కనిపించే వాటిల్లో ఉల్లిపాయ కూడా ఒకటి. ఇది దాదాపు అందరి వంటగదుల్లో ఉంటుందని చెప్పవచ్చు. వంటల్లో దీనిని విరివిగా ఉపయోగిస్తూ ఉంటారు. పకోడి, సలాడ్స్, సాండ్‌విచ్ వంటి వాటిల్లో కూడా ఉల్లిపాయను ఎక్కువగా వాడుతూ ఉంటారు. అలాగే చాలా మంది దీనిని భోజనంతో పాటు వివిధ రకాల చిరుతిండ్లతో నేరుగా తీసుకుంటారు. ముఖ్యంగా వేసవి కాలంలో పచ్చి ఉల్లిపాయలను నేరుగా తీసుకుంటూ ఉంటారు. ఇలా చేయడం వల్ల శరీరం చల్లగా ఉంటుంది. భోజనంతో పాటు పచ్చి ఉల్లిపాయలను తీసుకోవడం వల్ల రుచిగా ఉండడంతో పాటు మన ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుంది. పచ్చిఉల్లిపాయలల్లో ఉండే పోషకాలు, వీటిని తీసుకోవడం వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి పోషకాహార నిపుణులు వివరిస్తున్నారు.

### బీపీ తగ్గేందుకు..

ఉల్లిపాయలో క్వెర్సెటిన్ ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా శరీరంలో వాపులను, అలర్జీ లక్షణాలను కూడా ఇది తగ్గిస్తుంది. ఇవి యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటాయి. భోజనంతో పాటు పచ్చి ఉల్లిపాయలను తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు అధిక రక్తపోటు కూడా అదుపులో ఉంటుంది. ఉల్లిపాయల విటమిన్ సి, బి విటమిన్లు, పొటాషియం వంటి పోషకాలు కూడా ఉంటాయి. అధిక రక్తపోటుతో బాధపడే వారు ఉల్లిపాయలను తీసుకోవడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. ఉల్లిపాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ లక్షణాలు కూడా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇక చక్కెర వ్యాధితో బాధపడే వారికి కూడా ఉల్లిపాయలు ప్రయోజనకరంగా ఉంటాయి. ఉల్లిపాయలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. డయాబెటిస్, ప్రీ డయాబెటిస్ తో బాధపడే వారు ఉల్లిపాయలను తీసుకోవడం వల్ల మంచి ఫలితాలను పొందవచ్చు.


### ఎముకల దృఢత్వానికి..

ఉల్లిపాయలల్లో ప్రీబయోటిక్స్ తో పాటు ఫైబర్ కూడా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల పేగు ఆరోగ్యం మెరుగుపడుతుంది. జుట్టు పెరుగుదలకు కూడా ఉల్లిపాయ సహాయపడుతుంది. ఉల్లిపాయలల్లో సల్ఫర్ అధికంగా ఉంటుంది. ఇది జుట్టు ఒత్తుగా, పొడవుగా పెరగడానికి తోడ్పడతాయి. ఎముకలను ధృడంగా చేయడంలో కూడా ఉల్లిపాయలు ఉపయోగపడతాయి. వయసు పైబడిన వారు వీటిని తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి. దీంతో వారిలో ఎముకలు విరగడం వంటి సమస్యలు తక్కువగా వచ్చే అవకాశం ఉంది.

### క్యాన్సర్ రాకుండా..

పచ్చి ఉల్లిపాయలను తీసుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. శరీర బరువు అదుపులో ఉంటుంది. ఊపిరితిత్తుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. క్యాన్సర్ వంటి వ్యాధుల బారిన పడే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ఈ విధంగా ఉల్లిపాయలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని భోజనంతో పాటు పచ్చిగా తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. వీటిని క్రమం తప్పకుండా తీసుకునే ప్రయత్నం చేయాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

# రోజూ మీరు తినే తెల్ల బియ్యానికి బదులుగా ఈ రెడ్ రైస్‌ను తినండి.. ఎంతో మేలు జరుగుతుంది..!



భారతీయుల ఆహారంలో బియ్యం ముఖ్య పాత్ర పోషిస్తాయని చెప్పవచ్చు. బియ్యంతో అన్నాన్ని వండుకుని వివిధ కూరలతో తింటూ ఉంటాం. సాధారణంగా మనం రోజూ వండుకునే బియ్యమే కాకుండా బియ్యంలో కూడా వివిధ రకాలు ఉంటాయి. వాటిలో ఎర్రబియ్యం కూడా ఒకటి. వీటిని రెడ్ రైస్ అని కూడా అంటారు. ఈ బియ్యం కొద్దిగా పొడవుగా, గుండ్రంగా ఉంటాయి. ఇవి నీటిలో కరిగే వర్ణద్రవ్యం ఆంథోసైనిన్ తో పాటు ఎరుపు రంగును కలిగి ఉంటాయి. ఈ బియ్యం సాధారణ బియ్యం కంటే కొద్దిగా వగరు రుచిని కలిగి ఉంటాయి. అయినప్పటికి వీటిలో పోషకాలు అధికంగా ఉంటాయి. రెడ్ రైస్ ను ఎక్కువగా ఆసియా దేశాల్లో పండిస్తారు. ముఖ్యంగా భారతదేశం, శ్రీలంక, ఇండోనేషియాలలో దీనిని అధికంగా సాగు చేస్తారు. సాధారణంగా ఈ బియ్యం వాటిపై ఉండే పొట్టు నుండి ఎరుపు రంగును పొందుతాయి. రెడ్ రైస్ లో కూడా అనేక పోషకాలు ఉంటాయి కనుక ఇవి కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

### మలబద్ధకం తగ్గేందుకు..

రెడ్ రైస్ ను కూడా మన ఆహారంలో భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. రెడ్ రైస్ ను మన ఆహారంలో అసలు ఎందుకు చేర్చుకోవాలి.. వీటిని తీసుకోవడం వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటి.. అన్న వివరాలను వారు తెలియజేస్తున్నారు. రెడ్ రైస్ లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీరాడికల్స్ తో పోరాడతాయి. దీంతో క్యాన్సర్, గుండె జబ్బులు, డయాబెటిస్ వంటి అనారోగ్య సమస్యల బారిన పడకుండా ఉంటాం. రెడ్ రైస్ లో ఫైబర్ ఎక్కువగా, కొవ్వులు తక్కువగా ఉంటాయి. శరీర బరువును అదుపులో ఉంచడంలో ఇవి మనకు ఎంతో సహాయపడతాయి. ఈ బియ్యాన్ని ఆహారంగా తీసుకోవడం వల్ల దీనిలో ఉండే ఫైబర్ మలబద్ధకం సమస్యను తగ్గించడంలో దోహదపడుతుంది. అంతేకాకుండా ఈ బియ్యాన్ని ఆహారంగా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. తద్వారా టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశాలు కూడా తక్కువగా ఉంటాయి.

### ఎముకల దృఢత్వానికి..

రెడ్ రైస్ లో మన శరీరానికి అవసరమయ్యే విటమిన్లు, ఖనిజ లవణాలు అనేకం ఉన్నాయి. ఈ బియ్యంలో విటమిన్ బి6 ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరంలో ఎర్ర రక్తకణాల ఉత్పత్తిని పెంచడంలో, మానసిక స్థితిని మెరుగుపరిచే న్యూరోట్రాన్సిటర్లను ఉత్పత్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఈ రైస్ లో ఉండే విటమిన్ ఇ చర్మ ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో దోహదపడుతుంది. ఎర్రబియ్యంలో పొటాషియం, మెగ్నీషియం, ఐరన్ వంటి పోషకాలు కూడా ఉంటాయి. ఇవి రక్తపోటును అదుపులో ఉంచడంలో, ఎముకలను దృఢంగా ఉంచడంలో, జీవక్రియలను మెరుగుపరచడంలో ఉపయోగపడతాయి. రెడ్ రైస్ లో గ్లూటెన్ ఉండదు. సెలియాక్ వ్యాధి, గ్లూటెన్ అలర్జీ, వీట్ ఎలర్జీ ఉన్న వారికి ఇవి ఒక అద్భుతమైన ఎంపికగా చెప్పవచ్చు. గ్లూటెన్ ఉన్న ఆహారాలను తీసుకోవడం వల్ల కొందరిలో కడుపు నొప్పి, విరేచనాలు వంటి జీర్ణ సమస్యలు వస్తూ ఉంటాయి. అలాంటి వారికి రెడ్ రైస్ ఒక చక్కటి ప్రత్యామ్నాయం అని చెప్పవచ్చు.


### క్యాన్సర్లు రాకుండా..

రెడ్ రైస్ ను నేరుగా తీసుకోవడంతో పాటు ఇతర రకాల వంటకాలతో కూడా కలిపి తీసుకోవచ్చు. దీనిని సలాడ్, సూప్ లతో కూడా తీసుకోవచ్చు. అంతేకాకుండా రైస్ పుడ్డింగ్, రైస్ ఫ్లోర్ టోర్టిల్లాలు వంటి వంటకాల్లో సాధారణ బియ్యానికి బదులుగా ఈ రెడ్ రైస్ ను ఉపయోగించవచ్చు. దీంతో ఆయా వంటకాల రుచితో పాటు పోషకాల విలువ కూడా పెరుగుతుంది. పెద్దపేగు క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్ వంటి కొన్ని రకాల క్యాన్సర్ ల బారిన పడే అవకాశాలను తగ్గించడంలో రెడ్ రైస్ మనకు సహాయపడుతుంది. ఈ బియ్యంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ సమ్మేళనాలే ఇందుకు కారణం. ఈ సమ్మేళనాలు క్యాన్సర్ కణాల పెరుగుదలను వాటి వ్యాప్తిని నిరోధించి శరీర ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడతాయి. ఇలా అనేక రకాలుగా ఎర్రబియ్యం మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వీటిని తీసుకోవడం వల్ల మన మొత్తం శరీరానికి మేలు కలుగుతుందని పోషకాహార నిపుణులు తెలియజేస్తున్నారు.

# కృత్రిమ గర్భాశయం!

## నెలలు నిండని శిశువులకు వరప్రసాదమే కొన్నేళ్లలో అందుబాటులోకి

నెలలు నిండకుండానే జననం. నవజాత శిశు మరణాలకు ప్రధాన కారణాల్లో ఒకటి. ఈ సమస్యకు సైంటిస్టులు తాజా వినూత్న పరిష్కారం కనిపెట్టారు. అదే... కృత్రిమ గర్భాశయం! 37 వారాలు నిండకముందే పుడితే నెల తక్కువ శిశువు అంటారు. అదే 23 నుంచి 27వ వారం మధ్యలోనే, అంటే ఆరు లేదా ఏడు నెలలకే కాన్పు జరిగితే అలాంటి శిశువు బతకడం చాలాసార్లు కష్టమవుతుంది. అంత లేత ఊపిరితిత్తులు బయటి ప్రపంచపు పరిస్థితులను తట్టుకునేందుకు అనువుగా ఉండవు. మిగతా కీలక శరీరాంగాలదీ అదే పరిస్థితి. ఆస్పత్రుల్లో ఇంక్యూబేటర్లలో ఉంచినా, ఎంత వైద్య చికిత్స అందించినా చాలాసార్లు లాభముండదు. అలాంటి శిశువుల్లో ఎక్కువమంది మృత్యువాత పడుతుంటారు. సైంటిస్టులు రూపొందించిన కృత్రిమ గర్భాశయం ఇందుకు పరిష్కారంగా కనిపిస్తోంది. ఇందులో ఉమ్మ నీటితో సహా అన్నీ అచ్చం అమ్మ గర్భంలో లాంటి పరిస్థితులే ఉండటం విశేషం!



### సంక్లిష్టమే

కృత్రిమ గర్భాశయం ఆలోచన వినేందుకు సింపుల్ గానే ఉన్నా దాని రూపకల్పన మాత్రం చాలా సంక్లిష్టం. అది పరిమాణంలో దాదాపు ఇళ్లలో పెట్టుకునే సాధారణ అక్వేరియాల మాదిరిగా ఉంటుంది. సిజేరియన్ ద్వారా పుట్టిన నెలలు నిండని శిశువును వెంటనే ఉమ్మనీటితో నిండిన సంచీలో పెడతారు. అక్కడ శిశువుకు వెచ్చదనంతో పాటు తల్లి గర్భంలోని అన్ని పరిస్థితులూ అమరుతాయి. మరి పుట్టిన క్షణం నుంచీ అతి కీలకంగా మారే శ్వాసక్రియ పరిస్థితి ఏమిటంటారా? దానికీ మార్గం కనిపెట్టారు. బొడ్డుతాడుకు అనుసంధానించి సింథటిక్ ఉమ్మసంచీ ద్వారా శిశువుకు నిరంతరం ఆక్సిజన్ అందుతూ ఉంటుంది. ఈ కృత్రిమ గర్భాశయంలో అవసరాన్ని బట్టి కొద్ది రోజులు, వారాల నుంచి నెల, ఆపైన కూడా ఉంచే వెసులుబాటు ఉందంటున్నారు దీన్ని రూపొందించిన సైంటిస్టులు. అయితే ఈ కృత్రిమ గర్భాశయం పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడానికి ఒకటి రెండేళ్ల కన్నా ఎక్కువే పట్టవచ్చుట. కానీ ఈ పద్ధతిపై ఇప్పటికే నైతిక తదితర సందేహాలు తలెత్తుతుండటం విశేషం! అవన్నీ తీరి, నెలలు నిండకుండా పుట్టే ప్రతి పాపాయీ బతికి బట్ట కట్టే రోజు వస్తే బాగుంటుంది కదా అన్నది సైంటిస్టుల మాట.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .